# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 12-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 281 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### టీజీపీఎస్సీ ఛైర్మన్ నియామకానికి నోటిఫికేషన్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ నియామకానికి నోటిఫికేషన్ విడుదలైంది. నవంబర్ 20న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం కల్పించారు. టీజీపీఎస్సీ ప్రస్తుత ఛైర్మన్ మహేందర్ రెడ్డి పదవీకాలం ఈ ఏడాది డిసెంబర్ 3తో ముగియనుంది.

### ఐసీఎల్ ఫిన్‌కార్ప్ ఎన్సీడీ ఇష్యూ...

న్యూఢిల్లీ,నవంబర్11,(నిజం చెపుతాం) ఐసీఎల్ ఫిన్‌కార్ప్ నాన్ కన్వర్టబుల్ డిబెంచర్స్ ఇష్యూ 2024 నవంబర్ 11న ఓపెన్ అయింది. ఎన్సీడీ అంటే ఫిక్స్ డ్ రాబడి ఇచ్చే పెట్టుబడి పథకం.ఎన్సీడీలను ఈక్విటీ లేదా స్టాక్‌లుగా మార్చలేము. ప్రముఖ కంపెనీలు వీటిని జారీ చేస్తాయితాజాగా ఐసీఎల్ కార్ప్ ఎన్సీడీలు జారీ చేయనుంది. ఈ కంపెనీ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి..


## సమాజాన్ని విభజించేందుకు ప్రతిపక్షాల కుట్ర

- గుజరాత్‌లోని వడ్తాల్‌లో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు
- దేశ ప్రజలంతా కలసికట్టుగా ఎదుర్కోవాలి
- నైపుణ్యం కలిగిన యువతే దేశ భవిష్యత్తుకు అతిపెద్ద బలం
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూ ఢిల్లీ,నవంబర్11,(నిజం చెపుతాం) కులం, మతం, భాష, లింగం ప్రాతిపదికన సమాజాన్ని విభజించేందుకు ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తంచేశారు.శ్రీ స్వామినారాయణ ఆలయం 200వ వార్షికోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని వడ్తాల్‌లో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. కులగణన ()ను నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రతిపక్షాలను దుయ్యబడుతూ తమ స్వార్థ ప్రయోజనాల కోసం సమాజాన్ని విభజించాలని చూసే వారి ఆలోచనలను ప్రజలు గుర్తించి, తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. దేశ వ్యతిరేకులు పన్నే కుట్రలను దేశ ప్రజలంతా కలసికట్టుగా ఎదుర్కోవాలని మోదీ పిలుపునిచ్చారు.షెడ్యూల్డ్ కులాలు, తెగలు, ఇతర వెనకబడిన తరగతులు అభివృద్ధి చెందడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందని ప్రధాని మోదీ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓబీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ నేతలు ఓబీసీలలోని కులాలను విభజించడానికి చూస్తున్నారని మండిపడ్డారు.దేశం వేగంగా అభివృద్ధి చెందడానికి బలమైన, సమర్థులైన, విద్యావంతులైన యువతను తయారుచేయాలని పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన యువతే దేశ భవిష్యత్తుకు అతిపెద్ద బలం అవుతుందన్నారు. ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని.. తాను ఏ దేశ నాయకులను కలిసినా భారత యువతలో ఉన్న ప్రతిభను పొగుడుతూ.. వారికి తమ దేశంలో ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇస్తున్నారని పేర్కొన్నారు. 2027లోపు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల వరుసలో నిలబెట్టడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని.. ఈ బాధ్యతను దేశ పౌరులు కూడా తీసుకోవాలని అన్నారు.

## సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణం



న్యూఢిల్లీ,నవంబర్11,(నిజం చెపుతాం): ఎన్నికల బాండ్లు, అధికరణం 370 తదితర కేసుల్లో కీలక తీర్పులిచ్చిన జస్టిస్ సంజీవ్ ఖన్నా సోమవారం భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)గా ప్రమాణం చేశారు.రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సంజీవ్ ఖన్నాతో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోదీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సహా తదితరులు హాజరయ్యారు. సీజేఐగా జస్టిస్ డి.వై.చంద్రచూడ్ పదవీకాలం ఆదివారంతో ముగిసింది. ఆయన స్థానంలో కొత్త సీజేఐ బాధ్యతలు స్వీకరించారు. వచ్చే ఏడాది మే 13 వరకు ఈయన పదవిలో కొనసాగనున్నారు.2019 జనవరి నుంచి సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా .. ఈ ఆరేళ్లలో 117 తీర్పులు ఇచ్చారు. 456 తీర్పుల్లో సభ్యుడిగా భాగస్వాములయ్యారు. ఈవీఎంల నిబద్ధతను సమర్థిస్తూ కీలకమైన తీర్పు వెలువరించారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దు, అధికరణం 370 రద్దును సమర్థిస్తూ తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. మద్యం కుంభకోణంలో దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరుచేశారు.

## ప్రియాంకా గాంధీకి రాహుల్ ఛాలెంజ్..



వయనాడ్,నవంబర్11,(నిజం చెపుతాం) వయనాడ్‌ను ఉత్తమ పర్యటక ప్రదేశంగా మార్చాలని రాహుల్ ఆమెకు ఛాలెంజ్ చేశారు. "రాజకీయాలకు అతీతంగా వయనాడ్‌కు నా హృదయంలో గొప్ప స్థానం ఉంది. ఇక్కడున్న ప్రతి ఒక్కరికి సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నా. ఈ ప్రాంత అందాలను ప్రపంచానికి చూపించాలి. ఉత్తమ పర్యటక ప్రదేశంగా మార్చడానికి ప్రియాంక కృషి చేయాలి. ఎవరైనా కేరళ వస్తే మొదట ఈ ప్రాంతమే గుర్తుకు రావాలి. కాబోయే ఎంపీ ఇది ఛాలెంజ్‌గా తీసుకోవాలి. ఈ ప్రాంతానికి మంచి జరిగితే.. అది నాకెంతో సంతోషానిస్తుంది" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## మేం మైనార్టీలకు రిజర్వేషన్లు ఇస్తే...
## మోదీ రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఓడించాలని సీఎం పిలుపు
- మెజార్టీ, మైనార్టీ ప్రజలు తమ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారన్న సీఎం
- దేశంలో ఉన్నవి మోదీ వర్గం... గాంధీ వర్గమని వ్యాఖ్య

హైదరాబాద్,నవంబర్11,(నిజం చెపుతాం) కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఇచ్చిందని... కానీ వాటిని రద్దు చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టేవారిని ఓడించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... మెజార్టీ, మైనార్టీ ప్రజలు తమ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటి వారు అన్నారు.స్వాతంత్ర్యం రాగానే మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌ను విద్యాశాఖ మంత్రిగా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఆయన విద్యా వ్యవస్థలో ఎన్నో విధానాలు తీసుకువచ్చారన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు పని చేస్తోందన్నారు. తమ ప్రభుత్వంలో మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నాలుగు ఎమ్మెల్సీల్లో ఒకటి మైనార్టీలకు ఇచ్చామన్నారు.దేశంలో ఉన్నవి రెండే వర్గాలు అని... ఒకటి మోదీ వర్గం కాగా, రెండోది గాంధీ వర్గం అన్నారు. హిందూ, ముస్లిం భాయి భాయి అన్నదే తమ విధానమన్నారు. చార్మినార్ వద్ద గతంలో రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేశారని, అదే చార్మినార్ వద్ద రాహుల్ గాంధీ కూడా యాత్ర చేశారని తెలిపారు.

## తెలంగాణలో 13 మంది ఐఏఎస్‌ల బదిలీ

- టూరిజం, కల్చరల్ కార్యదర్శిగా స్మితా సబర్వాల్
- జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఇలంబర్తి
- ట్రాన్స్ కో సీఎండీగా కృష్ణ భాస్కర్

హైదరాబాద్,నవంబర్11,(నిజం చెపుతాం) తెలంగాణలో మరోసారి ఐఏఎస్ లకు స్థానచలనం కలిగింది. రాష్ట్రంలో తాజాగా 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేశారు. పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శిగా స్మితా సబర్వాల్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా శ్రీధర్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శిగా అనితా రామచంద్రన్, జీహెచ్ఎంసీ కమిషనర్ గా ఇలంబర్తి, ట్రాన్స్ కో సీఎండీగా కృష్ణ భాస్కర్, రవాణా శాఖ కమిషనర్ గా సురేంద్ర మోహన్ ను నియమించారు.ఆరోగ్యశ్రీ సీఈవోగా శివశంకర్, పంచాయతీరాజ్ డైరెక్టర్ గా సృజన, ఆయుష్ డైరెక్టర్ గా చిట్టెం లక్ష్మి, ఇంటర్ విద్య డైరెక్టర్ గా కృష్ణ ఆదిత్య, కార్మిక శాఖ కమిషనర్ గా సంజయ్ కుమార్, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, ఆబ్కారీ శాఖ డైరెక్టర్ గా హరికిరణ్ లను నియమిస్తూ నేడు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

## గత ప్రభుత్వంలో పని తక్కువ...

### పబ్లిసిటీ ఎక్కువ: మంత్రి నారా లోకేశ్

- గత ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు తీసుకుందన్న నారా లోకేశ్
- ఫీజు రీయింబర్స్ మెంట్ చేయలేదని ఆరోపణ
- రూ.6,500 కోట్లు బకాయిలు పెట్టారని వెల్లడి



అమరావతి,నవంబర్11,(నిజం చెపుతాం) గత ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు తీసుకుందని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తో పాటు రూ.6,500 కోట్ల బకాయిలు పెండింగ్ లో పెట్టారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గారని నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేస్తామని చెప్పారు. కేజీ టు పీజీ విద్యా విధానంతో ఏపీ విద్యా రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామని అన్నారు. ఐదేళ్లలో ఏపీ విద్యా వ్యవస్థను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని వివరించారు.


## బీఆర్ఎస్ హయాంలో మైనార్టీలకు పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చాం

- కాంగ్రెస్ మూసీ ప్రాంతంలో మైనార్టీల ఇళ్లను కూలుస్తోందని విమర్శ
- కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో గంగాజమున తెహజీబ్ పాలన సాగిందన్న కేటీఆర్



హైదరాబాద్,నవంబర్11,(నిజం చెపుతాం) మూసీ పరీవాహక ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల ఇళ్లను కూలుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... హిందూ, ముస్లిం సహృద్భావనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో గంగాజమున తెహజీబ్ పాలన సాగిందని తెలిపారు.బీఆర్ఎస్ హయాంలో 2,751 మంది విద్యార్థులకు రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ లు ఇచ్చామన్నారు. నాంపల్లిలోని అనాథ శరణాలయానికి రూ.200 కోట్ల విలువ చేసే 2 ఎకరాల భూమి ఇచ్చామని తెలిపారు.

## కులగణనకు ప్రతి ఒక్కరు సహకరించాలి



మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్

సంస్థాన్ నారాయణపురం నవంబర్ 11,(నిజం చెప్తుతాం):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన కార్యక్రమంలో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో అధికారులకు వివరాలు తెలియజేశారు మాజీ జెడ్పీటీసీ వీరమళ్ళ భానుమతి వెంకటేశం గౌడ్.ఈ మాజీ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వివరాలు నమోదు చేయించుకోవాలని,ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని కోరారు.అలాగే ఈ వివరాల సేకరణ వలన రిజర్వేషన్స్ పెరిగే అవకాశం ఉందని,సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేవిధంగా తోడ్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



సంస్థాన్ నారాయణపురం నవంబర్ 11,(నిజం చెప్తుతాం):మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐఎన్టియుసి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కే బడే సాబ్,ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత మౌలానా అబుల్ కలాం ఆజాద్,నిఆదర్శంగా తీసుకోవాలి మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ,సర్దార్ వల్లభాయ్ పటేల్,తో కలిసి ఉప్పు సత్యాగ్రహం మిలాహత్ అనేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొని ఈ దేశం కొరకు పదిసార్లు జైలుకుపోయిన ఘనత మౌలానా అబుల్ కలాంది అని పేర్కొన్నారు.ఆజాద్ 1920లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వానికి అనేక పత్రిక ద్వారా భారత దేశంలో నుండి తరిమి కొట్టడమే ఏకైక లక్ష్యంగా పనిచేసిన వ్యక్తి మూలాన అబుల్ కలాం ఆజాద్,ఈ దేశం జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నాలుగుసార్లు ఏకధాటిగా పనిచేసిన తరువాత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయనకు మహాత్మా గాంధీ,జవహర్లాల్ నెహ్రూ,సర్దార్ వల్లభాయ్ పటేల్,ఆజాద్ అనే బిరుదు కూడా ఇచ్చార ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీమండల అధ్యక్షుడు నహీం షరిప్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు రత్తుపల్లి యాదయ్య,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్,ఐఎన్ టియుసి మండల అధ్యక్షుడు చేక్కనర్సింహ్మా,జనగాం మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,హైమత్‌జిభూషయ్య

నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ మండల మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్(ఎంజెఎఫ్) కమిటీ ఎన్నిక



అధ్యక్షునిగా చింతకింది సుధాకర్,ప్రధాన కార్యదర్శిగా సిరిపంగి బాలరాజు

సంస్థాన్ నారాయణపూర్ ,నవంబర్ 11,(నిజం చెప్తుతాం): సంస్థాన్ నారాయణపూర్ మండల మాదిగ జర్నలిస్టు ఫోరం(ఎంజెఎఫ్) కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షునిగా చింతకింది సుధాకర్,ప్రధాన కార్యదర్శిగా సిరిపంగి బాలరాజు,ఉపాధ్యక్షుడిగా ఉప్పలపల్లి బాలు,గౌరవాధ్యక్షునిగా వలిగొండ యాదయ్య,సహాయ కార్యదర్శిగా అనిల్,కోశాధికారిగా కురుమతి రమేష్,లను ఎన్నుకున్నారు. ఎంజెఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు జీడిమడ్ల రవీందర్ హాజరై నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కలకొండ సంజీవ,రేవనపల్లి బుగ్గరాములు,వలిగొండ మాధవ్,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు మండల కేంద్రంలోనీ సిసిఐ ఆధ్వర్యంలో ఇప్పుడే పత్తి కొనుగోలు ప్రారంభించిన కార్తికేయ కాటన్ మిల్లు

రైతులు వెంటనే పత్తి తీసుకెళ్లి సీసీఐ మద్ధతు ధర పొందగలరు

మునుగోడు నవంబర్ 11 (నిజం న్యూస్): తెలంగాణలో పత్తి జిన్నింగ్ మిల్లర్లు సమ్మె ప్రకటించిన నేపథ్యంలో, రాష్ట్ర గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సీఎండీ మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో మాట్లాడారు. సమ్మె కారణంగా పత్తి రైతులు ఇబ్బందులు పడకుండ, పత్తిని తక్కువ ధరలకు అమ్మాల్సిన పరిస్థితి తలెత్తకూడదని, పత్తి జిన్నింగ్ మిల్లర్లతో చర్చలు జరిపి, పత్తి కొనుగోళ్లు తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు.

రైతులు ఇబ్బందులకు గురికాకుండా, కష్టాలు పడకుండా మరియు పత్తిని దిగువ ధరలకు విక్రయించవలసిన అవసరం లేకుండా చర్యలు వెంటనే తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇది రైతుల ప్రయోజనాలను కాపాడడంలో కీలకమని మంత్రి తెలిపారు...వెంటనే అన్ని సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తి కొనుగోలు ప్రారంభించిన సీసీఐ కేంద్రాలు...

## రైతులకు ధాన్యం కొనుగోళ్లలో భరోసా - మిర్యాలగూడలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ చొరవ



మిర్యాలగూడ నవంబర్ 11 (నిజం న్యూస్)

మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరిపేందుకు ఎస్పీ శరత్ చంద్ర పవార్ పటిష్టమైన చర్యలు చేపట్టారు. దాదాపు 110 రైస్ మిల్లుల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు రక్షణ కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర మాట్లాడుతూ, రైతులకు అవకతవకలు లేకుండా, ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియలో మోసాలకు పాల్పడడం లేదా రైతులను ఇబ్బందులకు గురిచేయాలనుకునే వారికి చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోకూడదని, వారి ధాన్యానికి తగిన విలువ రాబట్టుకునేందుకు పోలీసు సాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## మిల్లల్లో అమ్మిన సన్నధాన్యంకు బోనస్ ఇవ్వాలి జిల్లా మంత్రులు సీఎంను ఒప్పించాలి



**రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ చైర్మన్.చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

మిర్యాలగూడ నవంబర్ 11 (నిజం న్యూస్)

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో పండించిన సన్నధాన్యమును రైతులు రైస్ మిల్లల్లో అమ్మిన ప్రభుత్వం రూ 500 బోనస్ అందజేయాలని రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షుడు ఇంత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. మిర్యాలగూడ మండలం యాదిగారి పల్లి అవంతిపురం రైస్ మిల్లుల వద్ద ధాన్యం కొనుగోళ్ళను ఆయన సోమవారం పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుల తెచ్చిన సన్నధాన్యమును పరిశీలించి వారికి మిల్లుల వారిచ్చిన ధరలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమశాతం కారణంగా సన్నధాన్యమును రైతులు రైస్ మిల్లులోనే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉన్నందున దీని గురించి జిల్లా మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి సమగ్రంగా వివరించాలన్నారు.గత వానకాలం సీజన్లో క్వింటాలకు 2600 నుంచి 2700 వరకు సన్నధాన్యంకు ధర లభించాయని ఈసారి 2200 కే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఏడాది రైతుబంధు, రైతు భరోసా ప్రభుత్వం ఇవ్వలేదని బోనస్ కూడా వర్తింప చేయకపోతే రైతులు అన్యాయమైపోతారని అన్నారు. పెట్టుబడి వ్యయం మూడింతలు పెరిగిందని రైతులకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర ఏమాత్రం సరిపోవడం లేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన బోనస్ ఇస్తే రైతులకు కొంత ఉపశమనం కలుగుతుందన్నారు. ఐకెపి మార్కెట్ లో అమ్మిన ధాన్యముకు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించడం ప్రభుత్వం బోనస్ ఎగవేతకు చేసిన కుట్రని ఆరోపించారు. ఎంతో శ్రమపడి పండించిన రైతులకు గిట్టుబాటు ధర లభించేలా బోనస్ వర్తింపజేయాలని కోరారు. ఆయన వెంట రైతులు ఉన్నారు

## బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసిన కేదారి గౌడ్



రాజాపేట,నవంబర్ 11(నిజంచెప్తుతాంచెప్తుతాం)

రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఎండీ జానీ మరణించగా.వారి కుటుంబ సభ్యులను సోమవారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ పరామర్శించి రూ.10000 వేల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలోమంచాల వీరేశం, పుల్లం గారి సిద్దయ్య,తాయబల్లి,ముజ్జు, అంకతి రమేష్,నమిల రమేష్ గౌడ్,జాంగిర్,దస్తగిరి ,సుంకరి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రభాకర్ ను ఘనంగా సన్మానించిన ప్రజా సంఘాలు



ఆలేరు నవంబర్ 11 (నిజం చెప్తుతాం)

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అర్పిత నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ ప్రభాకర్ ను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించడమైనది అనంతరం అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు ప్రాంతంలో ప్రముఖ స్త్రీల వైద్యులుగా పేద మధ్యతరగతి వారికి వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతూ వైద్యరంగంలో కృషి చేస్తున్నారని అభినందించారు.ఆలేరు ప్రాంత వాసి అయిన డాక్టర్ ప్రభాకర్ ను జిల్లా అధ్యక్షులుగా నియమించడం మన ఆలేరు కు గర్వకారణమని తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమం లో ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్,ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి కళ్లెపు అడివయ్యా,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు,నాయకులు పంజాల మురళి,పి వై ఎల్ నాయకులు ఇక్కిరి శ్రీనివాస్,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి,నాయకులు కళ్లెపు నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ తర్వాతే కొత్త రేషన్ కార్డులు.. ప్రభుత్వం కీలక ప్రకటన..!



మునుగోడు నవంబర్ 11(నిజం న్యూస్): తెలంగాణలో లక్షలాది మంది ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డులపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కులగణన, ధాన్యం సేకరణ పూర్తయ్యాక తెల్లరేషన్ కార్డుల జారీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. తాజాగా ఓ మీడియా చానల్‌తో మాట్లాడిన మంత్రి.. గత పదేళ్లలో బీఆర్ఎస్ అనాలోచిత నిర్ణయాల వల్ల సివిల్ సప్లై శాఖ నిర్వీర్యమైందని మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ శాఖలో రూ.55 వేల కోట్ల అప్పుని రూ.11 వేల కోట్లకు తగ్గించామన్నారు...

## మిర్యాలగూడ శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ షెడ్ నిర్మాణం గుడిపాటి నవీన్ ఆధ్వర్యంలో...



మిర్యాలగూడ నవంబర్ 11 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం (గీతా మందిర్) లో దేవాలయ షెడ్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఈరోజు గుడిపాటి నవీన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ చేతులమీదుగా ఘనంగా జరిగింది. భక్తుల సౌకర్యార్థం మరియు భవిష్యత్తు తరాల కోసం ఈ దేవాలయ షెడ్ నిర్మాణానికి తనకేలు సొంతంగా స్వయంగా ముందుకొచ్చిన గుడిపాటి నవీన్ సమర్పణపై మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ప్రశంసలు కురిపించారు.బిఎల్ఆర్ మాట్లాడుతూ గుడిపాటి నవీన్ వంటి భక్తులు భగవంతుని సేవలో తమ వంతు కృషిని అంకితం చేయడం అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండారు కుశలయ్య, అయిల్ శీను, బ ల్గూరి శ్రీనివాసు, సత్యనారాయణ, కీసరి శ్రీను, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొని భూమి పూజలో తమ అనుబంధాన్ని ప్రదర్శించారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి



ఇవ్వకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం!

విద్యార్థులకు ఇవ్వడానికి7వేల కోట్లు ఉండవు,కానీ మూసికి లక్ష 50 వేలు కోట్లు ఉంటాయా? పల్లగొర్ల మోదీరాందేవ్

చౌటుప్పల్ నవంబర్ 11(నిజం చెప్తుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని గాంధీ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎడ్ల మాలింగం అధ్యక్షతన బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు బకాయిలు 7వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యానికి మంత్రి ఉంటాడు గాని,విద్యకు మంత్రి లేకపాయ, విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవు కానీ మూసి ప్రాజెక్టు కు మాత్రం లక్ష 50 వేల కోట్లు ఉంటాయా?విద్యార్థుల సమస్యలు అంటే ఈ ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా ఉన్నది.కమిషన్లు వచ్చే వాటికి డబ్బులు ఇస్తూ విద్యార్థుల మీద కమిషన్ రాదని విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారన్నారు. గురుకులా లలో మెరుగైన వసతులు లేక ఇప్పటికి రాష్ట్రవ్యాప్తంగా 75 మంది చనిపోయినా కూడా ఈ ప్రభుత్వం మాత్రం స్పందిస్తలేదని, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో సీఎం ఇంటిని,ముట్టడించి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బీసీ యువజన సంఘం కన్వీనర్ ఎడ్ల మహాలింగం, హరికృష్ణ,వీరేందర్,మహదేవ్,నిఖిల్, భాస్కర్,మణికంఠఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఉన్నత పాఠశాలకు స్వచ్ఛంద సేవా సంస్థ వారిచే కంప్యూటర్ బహుమానం



ఆలేరు నవంబర్ 11 (నిజం చెప్తుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి యూనిట్ కి స్వచ్ఛంద సేవా సంస్థ వారు కంప్యూటర్ ను బహుకరణ చేశారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కొండ్రాజు వెంకట్రాజు మాట్లాడుతూ మేము సైతం సమాజానికి ఏదో విధంగా తోడ్పడాలనే ఉద్దేశంతో ఒకే రకమైనటువంటి మైండ్ సెట్ కలిగిన 21 మంది తో పేదవారికి సేవ చేయాలనే ఉద్దేశంతో మేము సైతం అనే స్వచ్ఛంద సేవా సంస్థను ప్రారంభించడం జరిగిందని,దానిలో మొదటగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు కు కంప్యూటర్ ను బహుకరణ చేశారు.ఈరోజు నుండి మండలంలోని గ్రామాలలో విద్యాపరమైన సమస్యలు తీర్చడానికి మేము సైతం సంస్థ ముందుంటుందని తెలిపారు.ఈ సంస్థలో ప్రతి గ్రామం నుండి సభ్యులు ఉన్నారని ఆయా గ్రామాల్లో విద్యార్థులకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే ఇతోదికంగా సహాయం చేయడానికి ప్రయత్నిస్తామనీ తెలిపారు.రానున్న రోజుల్లో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.రిటైర్డ్ టీచర్ మంద సోమరాజు మాట్లాడుతూ ఇలాంటి సంస్థలు విద్యార్థులకు,విద్యాలయాలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ప్రధానోపాధ్యాయులు మంజుల మాట్లాడుతూ ఇలాంటి సంస్థల వల్ల పాఠశాలలో అనేక సమస్యలు తీరే అవకాశం ఉందన్నారు.ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ సంస్థ అధ్యక్షుల వారిని సోమరాజు చేతుల మీదుగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ బృందం కూళ్ల నరసింహులు,తుంగ కుమార్,చిక్క శ్రావణ్ కుమార్,ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి,ఆర్.సైదులు,పసుపులేటి నరేంద్ర స్వామి,పంగ మేఘరాజు,మల్లేశం,హేమలత,రాధిక, రోహిణి,సుజారాణి,కవిత సి ఆర్ పి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



ఉపాధ్యాయులను సన్మానించిన మైనార్టీ నాయకుడు యండి,రహీం షరీఫ్

సంస్థాన్ నారాయణపురం, నవంబర్11,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో దేశ తొలి విద్యా శాఖ మంత్రి,భారతరత్న మౌలాన అబుల్ కలాం ఆజాద్ 136వ,జయంతి జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు యండి రహీం షరీఫ్ 18 మంది ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రహీం షరీఫ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అడుగుజాడల్లో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రత్తుపల్లి యాదయ్య,మునుగోడు నియోజకవర్గం ఐఎన్టియుసి అధ్యక్షులు యస్ కే బడేసాబ్,మాజీ వార్డ్ మెంబర్ యండి,అడ్డు,యూసుఫ్ ఖాన్, పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్ల పై డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి ఫొటో ముద్రించాలి.



డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ,గోడ ప్రతుల ఆవిష్కరణ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 11(నిజం చెపుతాం)

ఆర్బిఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను,కరెన్సీ నోట్ల పై ముద్రించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ గోడ ప్రతులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్.వి హొటల్ లో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ..1921లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు 1923లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్థిక కోణాన్ని దృష్టిలో ఉంచుకొని "రూపాయి దాని సమస్య- పరిష్కార మార్గం"అనే పుస్తకాన్ని వ్రాసి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం యొక్క హిల్టాన్ యంగ్ కమిషన్, రాయల్ కమిషన్, సైమన్ కమిషన్ లకు అందజేసిన ఫలితంగా 1935 ఏప్రిల్ 1న "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" ను బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు.కానీ ఇంతవరకు అంబేద్కర్ ఫోటో కరెన్సీ నోట్లు పై లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ...డిసెంబర్ 4,5,6వ తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఛలో ఢిల్లీ గోడ ప్రతుల ఆవిష్కరణ

కార్యక్రమంలో కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్, జిల్లా సలహాదారులు బట్టు రాంచంద్రయ్య,జిల్లా నాయకులు జాగిల్లపురం ఐలయ్య,బత్తిని సుమన్, ఇంజ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ బ్యాంక్ ఎదుట చేనేత కార్మికుల నిరసన




ఆలేరు నవంబర్ 11 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి త్రిఫ్ట పథకం ద్వారా వచ్చినటువంటి డబ్బులను ప్రభుత్వం అధికారికంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా చేనేత కళాకారులు చెక్కులు తీసుకోవడం జరిగింది.ఎస్.బి.ఐ బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్యం వల్ల 60 రోజుల నుండి రేపు మాపు వారం రోజులు అంటూ జాప్యం చేస్తూ చేనేత కళాకారులకు రావాల్సినటువంటి త్రిఫ్ట డబ్బులు వారి ఖాతాలో జమ చేయకపోగా సిబ్బంది లేరు అని రోజులు గడుపుతున్నారనీ,చేనేత కళాకారులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ చేనేత వ్యవస్థ దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నటువంటి సందర్భంలో చేనేత కళాకారులకు రావాల్సినటువంటి డబ్బులు బ్యాంకు నుండి రాకపోవడంతో ఆలేరు స్టేట్ బ్యాంకు ఎదుట నిరసన తెలపడం జరిగింది బ్యాంక్ మేనేజర్ స్పందించి వారం లోపు ప్రత్యేకగా కౌంటర్ పెట్టి పూర్తిగా మీకు రావాల్సిన అమౌంట్ మీ ఖాతాలో జమ చెపిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం ఆలేరు పట్టణ పద్మశాలి అధ్యక్షుడు పాశికంటి శ్రీనివాస్,అధ్యక్షులు గట్టు రాజు,ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్,రచ్చ హనుమంతు,ఎలగందుల సిద్దులు,చింతకింది గిరిప్రసాద్,రమేష్,గుజ్జ అశోక్,అమృతం,నరసింహులు,బేతి ఆంజనేయులు,చింత కింది వేణుగోపాల్,ఎలగందుల యాదగిరి,చింతకింది మార్కండేయ,బిర్రు వెంకటేష్,చింతకింది కృష్ణమూర్తి,బేతి సత్యనారాయణ,గుజ్జ మనోహర్,చింతకింది బద్రి,ఎలగందుల నాగరాజు, బేతి రవి,రచ్చ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ డిమాండ్



మిర్యాలగూడ నవంబర్ 11 (నిజం న్యూస్)

గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ,ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు పట్టించుకోరా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో పూర్తి ఫీజు కడితేనే ఒరిజినల్ ధ్రువపత్రాలు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు కరాకండిగా చెబుతున్నాయని లింగం గౌడ్ పేర్కొన్నారు. చదువు పూర్తయిన సర్టిఫికెట్లు రాకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఫీజు రియంబర్స్మెంట్కు అర్హత ఉన్నాకొత్తగా కాలేజీల్లో అడ్మిషన్ పొందే విద్యార్థుల దగ్గర నుంచి ముక్కు పిండి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు.

## అద్దంకి నార్కట్ పల్లి రహదారిపై రైతుల రాస్తారోకో



మిర్యాలగూడ నవంబర్ 11 (నిజం న్యూస్)

మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయాలని నల్గొండ జిల్లా మిర్యాలగూడలో రైతులు భారీగా ధర్నా చేశారు. సోమవారం మిర్యాలగూడ నియోజకవర్గం లోని వేములపల్లి మండలం శెట్టిపాలెం సమీపంలో అద్దంకి %-% నార్కట్ పల్లి రహదారిపై రైతులు భారీగా రాస్తారోకో చేశారు.మిల్లర్లు వివిధ కోర్రీలు పెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతులు ఆరోపించారు. నెంబర్ వన్ ధాన్యం ఉన్నప్పటికీ కూడా 2200 నుంచి 2300 రూపాయల వరకే కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు.ఆదివారం ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి తనిఖీ చేయడం వల్ల కేవలం కొద్దిసేపు మాత్రమే క్వింటాకు 2400 రూపాయలు చెల్లించారని రైతుల పేర్కొన్నారు. తిరిగి యధావిధిగా తక్కువ ధర మాత్రమే చెల్లిస్తున్నారని, మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు.కాగా రైతుల ఆందోళనల విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి సమస్య అడిగి తెలుసుకున్నారు. అనంతరం శెట్టిపాలెంలోని మహేంద్ర రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహించారు. ఎట్టి పరిస్థితులలో రైతులకు మద్దతు ధర చెల్లించాలని మిల్లర్లను ఆదేశించారు. మద్దతు ధర చెల్లించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా స్కూల్ విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు అందజేసిన...

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 11(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న మన దేశ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతిని పురస్కరించుకుని స్థానిక ఖాజీ మహల్ గర్ల్స్ హై స్కూల్ లో 200 మంది పిల్లలకు విద్యార్థులకు పెన్నులు,నోటు బుక్ పుస్తకాలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లిమున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు దేశానికి ఎన్నో సేవలు అందించారని స్వాతంత్ర ఉద్యమంలో జైలుకు సైతం వెళ్లడం జరిగిందని మహాత్మా గాంధీ తర్వాత గాంధీ అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. ఈ దేశ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రిగా విద్యను ఎంతో అభివృద్ధి పథంలో నడిపించారని భారతరత్న అవార్డు పొంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు కాంగ్రెస్ పార్టీ ఎన్నటికి మరువదని అన్నారు అదేవిధంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ నవంబర్ 11 తారీఖున ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ తంగేళ్లపల్లి రవికుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,ఎండి.అవేష్, చిష్టి,ఎండి.మాజార్, ఎండి.సలావుద్దీన్, పడిగెల ప్రదీప్, వెంకట్ నర్సింగ్ నాయక్,పిట్టల బాలరాజ్, ఎండి.ఆబిద్ అలీ, ఎండి.షరీఫ్,ఎండి.లైక్ అహ్మద్, వడ్డీ చర్ల కృష్ణ యాదవ్, కూర శివ, ఎండీ.జలీల్ ఎండి.సమీర్ ఎండి.అజహార్, ఎండి.హమీద్,ఎండీ ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు

## మిల్లర్ల సహకరించకపోతే చర్యలు తప్పవు : కలెక్టర్ హనుమంతరావు..



తుర్కపల్లి,నవంబర్ 11(నిజం చెపుతాం)

మిల్లర్ల సహకరించకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పండించిన వడ్లను రైతులు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు.వడ్ల కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు, తాడిపత్రిలను ప్రొవైడ్ చేస్తున్నట్టు తెలిపారు. మాదాపురం, పల్లెపహాడ్, వాసాలమర్రి గ్రామాల్లో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ తో పాటు వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా ఐకెపి సెంటర్లు నిర్వాహకులతో మాట్లాడుతున్నట్టు తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు ప్రతిరోజు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నట్లు తెలిపారు.రైతులు ధాన్యాన్ని అమ్మిన వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. 24 గంటల్లో అమౌంట్ రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయని అన్నారు.జిల్లా స్థాయిలో కోర్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎక్కడైనా సమస్యలు తలెత్తుతే సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. పోచంపల్లి మండలంలో చాలావరకు వడ్లు కొనుగోలు జరిగిందని, తుర్కపల్లి మండలం లో వరి కోతలు పూర్తికానందు వల్ల ఆలస్యం జరుగుతుందని అన్నారు. రైతులు నాణ్యమైన వడ్లను సెంటర్లో అమ్మి మంచి ధరను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏవో శ్రీ ఉమా, ఏఈవోలు పృథ్వీరాజ్, ఉమారాణి, దివ్య, రైతులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల ఫౌండేషన్.



తుర్కపల్లి,నవంబర్ 11(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన గుల్లని బాలయ్య మరణించడంతో ఆయన మృతదేహానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాళులర్పించారు. అనంతరం బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత మృతుని కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## నూతన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్.



తుర్కపల్లి, నవంబర్ 11(నిజం చెపుతాం) :

మండలంలోని తిరుమల గ్రామంలో నూతన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పండించిన వడ్లను రైతులు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ప్రవీణ్, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పట్టు నాయక్, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు ఎరుకలి వెంకటేష్ గౌడ్, సముద్రాల వెంకటేష్, చాడ కరుణాకర్ రెడ్డి, ఏఈఓ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి జ్యోతి ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాసాలమర్రి గ్రామదేవతల కమిటీని ఎన్నుకున్నారు...



తుర్కపల్లి, నవంబర్ 11(నిజం చెపుతాం)

మండలంలోని వాసాలమర్రి గ్రామంలో సోమవారం వాసాలమర్రి గ్రామదేవతల కమిటీని ఎన్నుకున్నారు.గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద పలుగుల మైసమ్మ తల్లి దేవాలయం విషయమై యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ కుమార్,సిఐ కొండలరావు,తహసిల్దార్ దేశ నాయక్,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎస్సై తక్యుద్దీన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో అన్ని కులాల వారీగా కులానికి ఇద్దరు చొప్పున ఒక కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ కులమత బేధం లేకుండా అందరూ సమానమేనని అన్నారు.ఎవరైనా సరే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో అందరూ సమిష్టిగా ఉండి గ్రామ దేవతల దేవాలయాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం అంతటికి బోనస్ అందించాలి..మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి జూలకంటి రంగారెడ్డి




మిర్యాలగూడ నవంబర్ 11 (నిజం న్యూస్)

మిర్యాలగూడ రైతులు పండించిన ధాన్యం అంతటికి బోనస్ అందించాలని, మద్దతు ధరతోపాటు బోనస్అందించి రైతులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర

కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సీపీఎం'కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలోమాట్లాడారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి మాత్రమేబోనస్ ప్రకటించిందని అలా కాకుండా దొడ్డురకం

ధాన్యానికి కూడా బోనస్ అందించాలని కోరారు.కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యం విక్రయించేందుకుఅనేక నిబంధనలను పెట్టారని, ఆ నిబంధనలకుఅనుగుణంగా ధాన్యం అమ్ముకునే పరిస్థితిలో రైతులులేరన్నారు. ధాన్యాన్ని ఆరబెట్టడం, తూర్పారపట్టేం దుకు స్థలం, సమయం లేదని, మిల్లుల్లో నేరుగా పచ్చిధాన్యంతీసుకోవడం వల్ల మిల్లుల్లోనే ధాన్యం అమ్ముకుంటున్నారన్నారు. మిల్లుల్లో అమ్మే ధాన్యాన్ని యూనిట్గాతీసుకోని అక్కడ ధాన్యం విక్రయించిన రైతులకు బోనస్ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతేడాది వానాకాలం

సీజన్లో రూ.2700 నుంచి రూ.3వేల వరకు ధరపెట్టారని ఇప్పుడు రూ.2150 నుంచి రూ.2200 వరకుకొనుగోలు చేయడం సరైందికాదన్నారు. నిబంధనలనుసడలించి ధాన్యం అంతటికి మద్దతు ధరకు కొనుగోలుచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

మద్దతు ధర కల్పించే విషయంలో అన్ని శాఖలఅధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈసమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్

మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లివెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీశ్చంద్ర,రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, శశిధర్రెడ్డి పాల్గొన్నారు.

## చదువుతోపాటు, క్రీడలను ప్రోత్సహించాలి



క్రీడలు మానసిక దృత్వానికి దోహదపడతాయి

అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావు

సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 11 నిజం చెపుతాం న్యూస్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని అడిషనల్ ఎస్పీ నాగేశ్వరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ జి ఎం క్రికెట్ అకాడమీ కుడ కుడ రోడ్డులో నిర్వహించిన నారాయణ ప్రీమియం లీగ్ నల్గొండ జోన్, ఎన్ పి ఎల్ జోన్ లెవెల్ క్రీడలు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసిక ఎదుగుదలను పెంపొందిస్తాయని క్రీడల ద్వారా శరీర, మానసిక దృఢత్వం పెంపొందించుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల పట్ల శ్రద్ధ చూపాలని కోరారు. నారాయణ స్కూలు ఇలాంటి క్రీడలు నిర్వహించడం చాల అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం రమణారెడ్డి, ఏజిఎం రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ లు పుష్పలత, నరేష్, హరిత, సైదులు, దివ్య, కోహిత సరిత తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రతిభ కనబర్చిన సూర్యాపేట విద్యార్థులు



వరల్డ్ కప్ ఛాంపియస్ షిప్ లో సత్తా చాటిన రోహిత్, కార్తీక్

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 11 చెపుతాం న్యూస్

వరల్డ్ కప్ ఛాంపియన్ షిప్ కరాటే పోటీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు పిన్నెల్లి రోహిత్, కార్తీక్ రెడ్డిలు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కరాటే మాస్టర్ క్రాంతి తెలిపారు. ఈ నెల 10న గోవాలో నిర్వహించిన వరల్డ్ కప్ ఛాంపియన్ షిప్ కరాటే పోటీల్లో 28 దేశాలతో పోటీపడిన పదేండ్ల బాలుడు పిన్నెల్లి రోహిత్ ఉత్తమ ప్రతిభను కనబరిచి సిల్వర్ మెడల్ సాధించాడన్నారు. అలాగే 13 సంవత్సరాల కార్తిక్ గోల్డ్ మెడల్ సాధించి సూర్యాపేట జిల్లాకు పేరు తీసుకువచ్చినట్లు తెలిపారు. వరల్డ్ ఛాంపియన్షిప్ కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన సూర్యాపేట స్వామినారాయణ్ ఇంటర్నేషనల్ గురుకుల పాఠశాల కు చెందిన విద్యార్థులు పిన్నెల్లి రోహిత్, కార్తీక్ రెడ్డి లను పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, పాఠశాల నిర్వాహకులు అభినందించారు.

## సిపిఐది వందేళ్ళ పోరాట చరిత్ర....




సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 11 నిజం చెపుతాం న్యూస్

సిపిఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో పట్టణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జాతీయ సమితి పిలుపులో భాగంగా సంవత్సరం కాలం పాటు పల్లె పల్లె ఎర్రజెండా ఎగరవేసి కమ్యూనిస్టు పార్టీ పోరాట చరిత్రను భావితరాలకు తెలిసే విధంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. బ్రిటిష్ సామ్రాజవాదులను ఈ దేశం నుండి తరిమేసేందుకు సాగిన స్వతంత్ర సమరశీల పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అశేష త్యాగాలను చేసిందని నిజాం నిరంకుశ పాలనకు అంతమొందించేందుకు సమరశీల పోరాటాలు చేసింది సిపిఐ పార్టీ అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపించి 4వేల గ్రామాలకు విముక్తుల్ని చేసి పది లక్షల ఎకరాలు భూములను చర నుండి విడిపించి పేదలకు పంచిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదని కొనేయాడారు. 2025 సభ్యత్వం చేర్పింపు, పునరుద్ధరణ లక్ష్యాలను పూర్తి చేసి గ్రామస్థాయి మండలం స్థాయి, ప్రజా సంఘాల మహాసభలను పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కోరారు. డిసెంబర్ 30 న నల్లగొండలో జరిగే శత జయంతి ఉత్సవాల బహిరంగ సభకు సూర్యాపేట జిల్లా నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. గుగులోతు రాజారామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, చివ్వెంల మండల పార్టీ కార్యదర్శి ఖమ్మంపాటి రాము, పట్టణ కౌన్సిల్ సభ్యులు నిమ్మల ప్రభాకర్, రేగటి లింగయ్య, ఎడెల్లి శ్రీకాంత్, బూర సైదులు, పెన్డ్రా కృష్ణ, గాలి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్య ట్రస్ట్ఆధ్వర్యంలో రక్తదానం

హుజూర్ నగర్ నవంబర్ 11 నిజం చెపుతాం

రక్తదానం – ప్రాణదానం ప్రతి ఒక్కరూ బాధ్యతగా రక్తదానం చేయాలి

జనచైతన్య ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి

హుజుర్ నగర్ పట్టణంలోని మనోహర్ హస్పటల్ లో ఒక మహిళ డెలివరి నిమ్మిత్తం ఓ పాజిటివ్ రక్తం అత్యవసరంగా కావాలి అని పేషెంట్ కుటుంబ సభ్యులు జనచైతన్య ట్రస్ట్ సభ్యులకి తెలియచేయడంతో వెంటనే స్పందించి ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ కొడిమేల లక్ష్మణ్ తో మాట్లాడి, హాస్పిటల్ దగ్గరకు తీసుకవచ్చి రక్తదానం చేపించడం జరిగిందిఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి మాట్లాడుతూ... ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్న వారినీ కాపాడుకోవచ్చు, కష్టాల్లో ఉన్న వారిని కాపాడుకోవడం మనిషి కనీస ధర్మం ఇది తెలుసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి రక్తదానం అనేది చాలా గొప్ప పని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చు హుజూర్ నగర్ మరియు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మేము రక్తదానం చేస్తూ, చేపిస్తూ ముందుకు సాగుతున్నాం అన్నారు.

## కులగణన లో అనవసర ప్రశ్నలు తొలగించాలి...



సిపిఐ ధనుంజయ నాయుడు సూచన

సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 11 నిజం చెపుతా%శీ% న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన లో అనేకమైన అనవసర ప్రశ్నలు ఉన్నాయి అని వాటిని తొలగించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి సూచించారు. సోమవారం నాడు ఆయన పాలకవీడు మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం తో కలిసి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో.... కులగణన లో ఆస్తుల వివరాలు పర్సనల్ డీటెయిల్స్ అడగవద్దని నేటి ముఖ్యమంత్రి నాడు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వ పై నిప్పులు చెరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రశ్నలు కూడా చాలా చిత్రంగా ఉన్నాయని ఇంట్లో ఎన్ని కోడి పిల్లలు ఎన్ని కుక్కపిల్లలు ఉన్నాయన్న ప్రశ్నా హాస్యాస్పదంగా ఉన్నదని, కేవలం దేశ జనాభాలో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారు అన్న విషయాన్ని వెలికి తీసేందుకు మాత్రమే ఈ కులగణన ఉపయోగపడాలని అంతేగాని అర్థం లేని 75 ప్రశ్నలను తయారుచేసి గంటలకొద్దీ ఎన్యుమరేటర్లు ప్రజలను విసిగిస్తున్నారని, ఆయన విమర్శించారు.

కొంతమంది ఫేక్ ఎన్యుమరేటర్లు గ్రామాల్లో తిరిగి ప్రజల వివరాలను తెలుసుకొని వారి ఆధార కార్డులు పాన్ కార్డులు సేకరించే ప్రమాదం ఉన్నదని అందువల్ల ప్రజలు ఎవరూ కూడా ఆధార్ కార్డు కానీ బ్యాంకు పాస్ పుస్తకాలు గాని పాన్ కార్డులు గాని ఎవరికి ఇవ్వవద్దని ఆయన సూచించారు. త్వరితగతిన కుల గణన పూర్తిచేసి స్థానిక సంస్థల ఎన్నిక నిర్వహించాలని ఆ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాల వారికి సర్పంచులుగా వార్డ్ మెంబర్గా జడ్పిటిసిలుగా పోటీ చేసే అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు

## నేరేడుచర్ల లో ఏఐవైఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభం.



సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 11 నిజం చెపుతాం న్యూస్

నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య సభ్యత కార్యక్రమాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ప్రారంభించారు...

ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ..... భారతదేశంలో యువకుల కొరకు ఏర్పడిన మొట్టమొదటి యువజన సంఘం ఏఐవైఎఫ్ అని, దేశవ్యాప్తంగా జరుగుతున్న అన్ని ప్రజా పోరాటాల్లో ఏఐవైఎఫ్ కార్యకర్తలు నాయకులు భాగస్వామ్యం అవుతున్నారని, ముఖ్యంగా నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. దేశ జనాభాలో అధిక శాతం యువకులే ఉన్నారని వారి సమర్థతను వారి నైపుణ్యాన్ని పాలకులు ఉపయోగించుకోవాలని తద్వారా భారతదేశానికి ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా ఉంచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

కానీ నేడు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం యువతను తప్పుదోవ పట్టిస్తున్నదని కులం పేరుతో మతం పేరుతో యువతలో చైతన్యాన్ని రగిలించకుండా పాలకులను ప్రశ్నించకుండా మతోన్మాదంతో యువత ను పక్కదో పట్టించడం వల్ల యువశక్తి నిర్వీర్యం అయిపోతుందని ఇది భవిష్యత్తులో దేశానికి అత్యంత ప్రమాధకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్ బుడిగే సతీష్ కేతవరపు హరీష్ తదితరులు పాల్గొన్నారు

## పేదింటి బిడ్డకు పెద్దన్నగా.. మారిన ఎమ్మెల్యే మందుల సామేలన్న



పేదింటి బిడ్డకు లక్ష ఆర్థిక సాయం ఎమ్మెల్యే చేయడం పట్ల సర్వత్ర హర్షం

తుంగతుర్తి, నవంబర్ 11 నిజం చెపుతాం

విద్య,వైద్యం విషయంలో అన్నా అంటే.. తానున్నా అని ఆదుకునే మంచి మనసున్న నాయకుడు ఆయన. సమస్య ఏదైనా తన దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడంలో ముందుంటున్నాడు మన ఎమ్మెల్యే మందుల సామెల్. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల మహేశ్వరి అనే నిరుపేద దళిత బిడ్డ ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించింది. డాక్టర్ కావాలనే కోరికతో మొదటి ప్రయత్నంలోనే నీట్ లో ప్రతిభ కనబరిచి కామినేని దంత వైద్య కళాశాలలో బిడిఎస్ సీటు సాధించారు. కానీ కాలేజీ ఫీజు కట్టలేని ఆ..నిరుపేద బిడ్డ కు ఆర్థిక సమస్యలు గుదిబండగా మారడంతో సీటు వదులుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ పట్టు వదలక, చదువుపై ఉన్న మమకారం చంపుకోలేక ఎంసెట్ పరీక్ష రాయడంతో ఈ సంవత్సరం హైదరాబాదులోని అగ్రికల్చర్ కళాశాలలో సీటు వచ్చింది. అయినప్పటికీ కాలేజీ లో హాస్టల్ ఫీజు, సెమిస్టర్ ఫీజులు ఉంటాయి కాబట్టి అట్టి ఫీజులకు ఆర్థిక సమస్యలు ఎదురవడంతో పాటు తండ్రి పెరాలసిస్ బాధితుడు కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న నిరుపేద విద్యార్థిని పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి తీసుకువెళ్లగా మహేశ్వరి చదువు అండగా నిలిచారు. ఆ విద్యార్థి విద్యాభ్యాసానికి అండగా ఉంటానని భరోసనిచ్చారు. ఆమె తల్లిదండ్రులను హైదరాబాద్ కు పిలిపించి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ...ప్రభుత్వం కల్పించే అవకాశాలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని తుంగతుర్తి ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధన్యత నిస్తుందన్నారు. విద్య ద్వారానే సమాజంలో ప్రతి ఒక్కరికి ఆత్మగౌరవం పెరుగుతుందని చెప్పారు. పేదరికం దేనికి అడ్డుకాదని విద్యలో ప్రతిభ కనబరిస్తే ఉన్నత స్థాయిలో రాణిస్తారన్నారు. . కాగా తన విద్యకు సహకారం అందించిన ఎమ్మెల్యేకు మహేశ్వరి తో పాటు ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు సగ్గం నరసయ్య, తదితరులు ఉన్నారు...

## పశు గర్భస్థ వ్యాధి చికిత్స శిబిరం ప్రారంభించిన జిల్లా పశు వైద్య పశు సంవర్ధక అధికారి




పెన్ పహాడ్ నవంబర్ 11 నిజం చెప్తాం:

పొట్ల పహాడ్ గ్రామం లొ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ వారి సహకారంతో సోమవారం పశు గర్భస్థ వ్యాధి చికిత్స శిబిరం మరియు గాలి కుంటు నివారణ టీకా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంకి జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖఅధికారి – సూర్యాపేట వారు డా. డి. శ్రీనివాసరావు ముఖ్య అతిధులు గా వచ్చి ఈ కార్యక్రమం ప్రారంభించినారు. రైతులు ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల ఉత్పత్తి పెంచుకోవాలని, గాలి కుంటు టీకాలు ప్రతి పశువుకూ వేయించుకోవడం ద్వారా గాలికుంటు నివారత దేశంగా ప్రకటించబడితే, మన డైరీ ఉత్పత్తులకు విలువ పెరుగుతుందని, తద్వారా పాడి రైతులు లాభాలు పొందవచ్చని తెలియజేసారు. ఈ శిబిరంలో 28ఎదకు రాని, 18 ఎదకు వచ్చి గర్భం దాల్చని పశువులని నిపుణులు అయిన పశు వైద్యుల చే పరీక్షించి చికిత్స చేయడం జరిగింది. అలాగే 148 పశువులకి గాలి కుంటు నివారణ టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలొ అనంతారం పశు వైద్యాదికారి డా. ఎర్రంశెట్టి కిరణ్ కుమార్, పెనపహాడ్ పశు వైద్య అధికారి డా. అనంతుల వెంకన్న, గడ్డిపల్లి పశు వైద్యాదికారిణి డా. జయసుధ, వి.ఎల్.ఓ షేక్ సత్తార్, గోపాలమిత్రలు వెంకన్న, మహబూబ్ అలీ, సైదులు, సైదయ్య పాల్గొన్నారు.–డా. కిరణ్ కుమార్

## జాతీయ విద్యా దినోత్సవం మైనారిటీ డే నీ హుజూర్ నగర్ మైనార్టీ స్కూల్లో ఘనంగా నిర్వహించారు

హుజూర్ నగర్ నవంబర్ 11 నిజం చెపుతాం

మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సంధర్భంగా హుజూర్నగర్ లిపట్టణంలో స్థానిక ముస్లిం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్లో ఘనంగా జరిగింది

ఈ కార్యక్రమం మైనార్టీ గురుకుల ప్రిన్సిపాల్ రెహనా బేగం అధ్యక్షతన జరిగింది..

ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ముస్లిం పెద్ద మౌలానా రహీమ్లి టిపిసిసి కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ మైనార్టీ నాయకులు ఎండి.అజీజ్ పాషా గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రముఖ స్వాతంత్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించారు. మూస విధానాలకు స్వస్తి చెప్పి అనేక నూతన ఆవిష్కరణలకు నాంది పలికారువిద్యా రంగంలో శాస్త్ర, సాంకేతికతను పెంపొందించడానికి విశేష కృషి చేశారు..బ్రిటిష్ దొరల నుండి సంక్రమించిన విద్యా విధానం భారత జాతీయ ప్రయోజనాలకు ఎంతమాత్రం సరికాదని అది మన దేశ పౌరులు కానీ వారు రూపొందించిన మనపై రుద్దటానికి ఆయన తీవ్రంగా నిరసించారు.. మన భారతదేశ జాతీయ ప్రయోజనాలకు అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాన్నిరూపొందించటమే తన లక్ష్యమని.1951సంవత్సరంలో ఖరగ్పూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అయ్యర్ టెక్నాలజీని స్థాపించటం మౌలానా ఆజాద్ ఘనతే . పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు అధ్యాపకులు ముస్లింలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అతిథి బేబీ ఫోటో స్టూడియో ప్రారంభోత్సవం



అతిథి బేబీ ఫోటో స్టూడియోను సద్వినియోగం చేసుకోవాలి

ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, పాస్టర్ ప్రసంగి

సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 11 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట: బేబీ ఫోటోషూట్ కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ సమీపంలోని కేపిఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా నిర్వాహకులు అంకిరెడ్డి వెంకన్న ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అతిథి బేబీ ఫోటో స్టూడియో ను సద్వినియోగం చేసుకోవాలని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, పాస్టర్ ప్రసంగి అన్నారు. సోమవారం బేబీ ఫోటో స్టుడెయో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు ప్రారంభించి మాట్లాడారు. ఆధునిక టెక్నాలజీతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫ్రీ బర్త్ డే, బర్త్ డే ఈవెంట్ ఫోటోగ్రఫిని ప్రథమంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుకుట్ల లాలయ్య, పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి కూకుంట్ల శంకర్ కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గుణగంటి సురేష్ గౌడ్, గన్నోజు హరినాధ చారి, సిద్ధి శ్రీకాంత్, వెలుగు శ్రీనివాస్, యూనియన్ నాయకులు నజీర్,మాధురి నగేష్, నందిపాటి సైదులు, ప్రభు, మల్లేష్, కిరీటి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీనాయకులు

హుజూర్ నగర్ నవంబర్ 11 నిజం చెపుతాం

హుజూర్నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ నందు కార్తీక మాస రెండవ సోమవారం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు మరియు శివ స్వాములకు పూజా కార్యక్రమం ఏర్పాటుచేసి భక్తిశ్రద్ధలతో కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది పూజా కార్యక్రమం అనంతరం స్వాములకు సద్ది ఏర్పాటు చేసి దక్షిణ ఇవ్వడం జరిగింది కార్యక్రమం లో శివ స్వామీ బెల్లంకొండ అమర గౌడ్ స్వామి మరియు అయ్యప్ప స్వామి పండ్ల హుస్సేన్ గౌడ్ స్వామి గురుస్వాములు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ లిమైనార్టీ ప్రెసిడెంట్ షేక్ సైదా మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ హుజూర్నగర్ పట్టణ గౌడ సంఘం ప్రెసిడెంట్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ కోలపూడి యోహన్ మున్సిపల్ కౌన్సిలర్ ఎరగని గురవయ్య మాజీ కౌన్సిలర్ రవి నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణ పుర ప్రముఖులు అయ్యప్ప స్వాములు శివ స్వాములు పాల్గొనడం జరిగింది ఈ పూజా కార్యక్రమం చాలా గొప్పగా నిర్వహించినందుకు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అయ్యప్ప స్వాములు శివ స్వాములు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పుర ప్రముఖులు అభినందించారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ఎస్సీ వర్గీకరణకు ప్రతి ఒక్కరు నడుము బిగించాలని కోరారు.



నియోజకవర్గ కన్వీనర్ దగ్గు పాటి బాబురావు .

హుజూర్ నగర్ నవంబర్ 11 నిజం చెపుతాం

మాలల కమిటీల కొరకు నేడే%శీ% చర్ల పయనమైన హుజూర్ నగర్ నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు నవంబర్ 11నా హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధి నేడేంచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పెద్ద మాలలను కలిసి అదేవిధంగా రాంపురం లోనే పెద్దల్ని కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకొని ఎస్సీ వర్గీకరణ కొరకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అదేవిధంగా కమిటీలు వేసి ఆ కమిటీ సూచనల ద్వారా మనమందరం ముందుకు సాగాలని సూచించారు ఈ సందర్భంగా నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ కలిసి ఉంటే కలదు సుఖం అనే విధంగా మనందరం కలిసి ఐక్యతతో ముందుకు సాగాలని ముందు ఉన్న సవాలను మనం ఎదుర్కోవాలని ప్రతి ఒక్కరు త్యాగం చేయాలని పార్టీలు మతాలు జెండాలు పక్కన పెట్టి మన సమస్య కొరకు మనమే పోరాటం చేయాలని ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా నిద్ర మేల్కొని ఆనాడు జాతి కోసం కట్టుబడిన వ్యక్తి ఎటువంటి ప్రలోభాలకు లొంగిపోకుండా అజ్ఞానంలో ఉన్న నా జాతిని మేల్కొల్పాలని పివి రావు తన కలెక్టర్ ఉద్యోగాని త్యాగం చేసిన చరిత్ర ఉంది అని అన్నారు,ఈ కార్యక్రమంలో పెద్ద మాలలు నేడింజర్ల మున్సిపాలిటీ లో ఉన్న మాలల పెద్ద మాలలు చందమల్ల బిక్షం, చందమల్ల లక్ష్మయ్య, కామల్ల మల్సూర్,చింతపండు కుమార్, మాల మహానాడు పెద్దలు చందమల్ల సోమయ్య,బొల్లెద్దు నాగరాజ్,అంగరాజు జానకి రాములు, చందమల్ల సైదులు, జిల్లా కో కన్వీనర్ గొట్టేముక్కల రాములు, మాల మహానాడు నాయకులు,కామల్ల రాజా కొల్లపూడి ప్రవీణ్, మహిళలు శాంతమ్మ,కిష్టయ్య, అన్నమ్మ, శ్రీరాములు,వెంకన్న,నాగరాజ్, పందు పాల్గొనడం జరిగింది

## ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు.....



జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....

సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 11 నిజం చెపుతా%శీ% న్యూస్

భారతరత్న పురస్కార గ్రహీత కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ 136 జయంతి వేడుకలను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజస్ ఈ వేడుకలలో పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో పలుమార్పులు తెచ్చిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆజాద్ను వారు చేసిన సేవలను కలెక్టర్ కొనియాడారు.ప్రతి సంవత్సరం నవంబర్ 11వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, డిడబ్ల్యూఎంఓ జగదీశ్ రెడ్డి, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఆర్ డి ఓ వి అప్పారావు, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, సిపిఓ ఎల్ కిషన్, డి జి డి వో శంకర్, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సి ఓ పద్మజ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత ,పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్ ,పరిశ్రమల శాఖ అధికారి సీతారాం నాయక్ ,పిడిఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, మిషన్ భగీరథ ఇంజనీర్ శ్రీనివాస్, బి డబ్ల్యు నరసింహారావు, మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బుడా సాహెబ్ సెక్రటరీ షేక్ జాఫర్ సభ్యులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక సోమవారం పూజలు



కార్తీక మాసం రెండవ సోమవారాన్ని

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 11 నిజం చెబుతా%శీ% న్యూస్

పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో సోమవారం భక్తులు తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. కాసర బాధలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, తహసిల్దార్ రోడ్ లోని విశ్వనాథ స్వామి దేవాలయం, విద్యానగర్ చౌరస్తాలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పాత బస్టాండ్ రోడ్ లోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సంతోషిమాత దేవాలయంలో వేం చేసి ఉన్న శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి వారి స్వస్థలతో అభిషేకాలు నిర్వహించుకున్నారు. కార్తీకమాసంలో విశేషమైన శ్రీ రామా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాభిషేకం శివలింగాకృతిలో దీపోత్సవం ఆకాశపూజ దీప పూజలు నిర్వహించారు. భక్తులకు కార్తీక పురాణాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు నూక వేంకటేశము గుప్త, ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి సభ్యులు సోమ శ్రీశైలం, బెలిదే అశోక్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, యామా వెంకటేశ్వర్లు,బ్రాహ్మ%శీ%డ్ల పల్లి సంతోష్ కుమార్,దేవి దత్తు ,కర్నాటి సూర్య కళ, భక్తులు దేవరశెట్టి సత్యనారాయణ, యర్రమళ్ల ప్రసాద్, కర్నాటి రామమూర్తి, ఇల్లందులో జగన్మోహన్, నవీన్, దేవాలయ అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ,బట్టారం వంశీకృష్ణ శర్మ ,ధరూరి కృష్ణమాచార్యులు, రామ్ నారాయణ పాండే, జగదీశ్వరి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో ఏపూరు ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ వొకాబులరీ క్విజ్



సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 11 నిజం చెపుతా%శీ% న్యూస్

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏపూరు నందు వినూత్నమైన రీతిలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ క్విజ్ నిర్వహించబడింది. ఇంతవరకు ఇంగ్లీష్ లో క్విజ్ ఎక్కడా నిర్వహించబడలేదు. ఇలాంటి కార్యక్రమం ఇదే మొదటి సారి అని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.అన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీద పట్టు రావాలని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ తేజ్లాల్ నందు పవర్ గారు ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఒకాబులరీ ప్రోగ్రామ్ నిర్వహించాలని ఆదేశించడంతో అన్ని పాఠశాలలో ఈ కార్యక్రమం సాగుతున్నది అయితే దీనిని ఇంకా పటిష్టంగా నడపాలనేటువంటి ఉద్దేశ్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏపూరు ఉపాధ్యాయులు వినూత్న పద్ధతిలో ఒకాబులరీపై క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది దీనిలో అన్ని తరగతుల నుండి పిల్లల్ని తీసుకొని ఆరు గ్రూపులుగా చేసి భిన్నమైన పద్ధతులతో క్విజ్ నిర్వహించడం జరిగింది. దీనిలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు విజేతలు అయినటువంటి విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాసిత్ తో పాటు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పబ్బతి వెంకటేశ్వర్లు విజయ్ కుమార్ అలాగే ఉపాధ్యాయులు రమణ వేణు పుష్పకుమారి విజయ్ కుమార్ రవి వెంకటేష్ నగేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన గీత కార్మికులు రాతలు మారటం లేదు మడ్డి అంజి బాబు



పెన్ పహాడ్ నవంబర్ 11 నిజం చెబుతాం:

ప్రభుత్వాలు మారిన గీతా కార్మికులు రాతలు మారటం లేదు అని గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు గౌడ్ అన్నారు

పెన్ పహాడ్ మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మడ్డి అంజిబాబు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని, ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలనిసూర్యాపేట జిల్లాలలో 35 వేల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది కాళ్లు చేతులు విరగడం, నడుము పడిపోవడం, చనిపోవడం జరుగుతుంది. సంవత్సరానికి సుమారు 85 మంది చెట్టుపై నుంచి జారి పడుతున్నారు. వీరిలో 16 మంది చనిపోతున్నారు. అంటే సరాసరి 20 రోజులకు ఒకరు చనిపోతున్నారు. ఈ మధ్యకాలంలో వర్షాలు విపరీతంగా కురవడం వల్ల వరదలు రావడం వల్ల ఎంతో మంది చనిపోయారు, రోడ్డు ప్రమాదంలో కూడా ఎంతోమంది చనిపోతున్నారు. నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నెలకొల్పాలి. గౌడ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలి.

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దలచెరువు పై ప్రతిష్టించాలి.కాగ్రేస్ పార్టీ ఎన%శా

## జాతీయస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైన త్రివేణి పాఠశాల విద్యార్థి ని..



సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 11 నిజం చెపుతాం న్యూస్

అక్టోబర్ నెల 7 8 తేదీల్లో మేడ్చల్లో నిర్వహించిన 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి చదరంగ పోటీల్లో త్రివేణి పాఠశాల విద్యార్థిని కప్పల ఇందిర జాతీయస్థాయి చదరంగ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ హరి తెలిపారు. సోమవారం పాఠశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించి కోచ్ ఎడవెల్లి అనిల్ తో పాటు విద్యార్థిని ఇందిరను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈనెల 17 నుండి 21 వరకు మధ్యప్రదేశ్ లో జరిగే జాతీయస్థాయి చదరంగ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. మా పాఠశాలలో విద్యతోపాటు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. గతంలో త్రివేణి పాఠశాల నుండి ఎంతోమంది విద్యార్థులు జాతీయస్థాయిలో గెలుపొంది ఉన్నత శిఖరాల్లో ఉన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినికి 15 వేల రూపాయలు నగదు బహుమతితో పాటు 10 తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

## సర్వే కు ప్రజలు సహకరించాలి ..



సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 11 నిజం చెబుతాం న్యూస్

మున్సిపల్ డీ.ఇ.సత్యారావు

పురపాలక సంఘము సూర్యాపేట పట్టణంలో జరుగుచున్న సామజిక ఆర్థిక,విద్యా ,ఉపాధి,రాజకీయ,కుల సర్వేకు ప్రజలు సహకరించాలి అని మున్సిపల్ డీ.ఇ.సత్యారావు అన్నారు. సోమవారం నాడు పట్టణంలోని వార్డు నెంబర్ 12,13,18 ల నందు జరుగుచున్న సర్వే నుపరిశీలించి ఎన్యుమరేటర్లకు తగు సూచనలు ఇచ్చారు. ప్రజలు మీ ఇంటికి వొచ్చే ఎన్యుమరేటర్లకు కుటుంబ సభ్యుల ఆధార్, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకములు అందుబాటులో ఉంచుకొని అడిగిన సమాచారానికి సమాధానం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ఎండీ. గౌసుద్దీన్,ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, ఇ. మనోజ్ కుమార్, వార్డు అధికారులు శ్వేతా,సుజాత,నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు...

## పిల్లలమర్రిలో పర్యాటకరంగం అభివృద్ధికి కృషి

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గట్టు శ్రీనివాస్

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 11 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో పిల్లలమర్రి లో నానాటికి దినాభివృద్ధి చెందుతున్న కాకతీయులు నిర్మించిన శివాలయాలకు తోడుగా పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గట్టు శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సహకారం తో ఇప్పటికే పటేల్ రమేష్ రెడ్డి ప్రభుత్వం నుండి అనేక నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ఉండ్రుగొండ కు రెండున్నర కోట్లు, సద్దుల చెరువు మిని ట్యాంక్ బండ్ కు 5 కోట్లు, పిల్లలమర్రి కి 3 కోట్లతో అభివృద్ది చేసేందుకు నిధులు మంజూరు కాగా పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు.

## పున ప్రారంభమైన అంతర్గత సీసీ రోడ్డు పనులు... హర్షం వ్యక్తం చేస్తున్న గల్లీ వాసులు..



సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 11 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట పురపాలక సంఘం నందు గత సంవత్సరం అక్టోబర్ మాసం లో 17వ వార్డు నందు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్(తుఫిడీసీ ) ద్వారా మంజూరైన నిధుల(80 లక్షల) పనులు శంకుస్థాపన జరిగి అప్పటి ఎలక్షన్ నియమావళి వల్ల ఆగిపోవడంతో మళ్ళీ ఇన్నాళ్ళకి పనులు పునః ప్రారంభం కావడం వల్ల వార్డులోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఈ సందర్భంగా గల్లీ వాసులు మాట్లాడుతూ ఎంతోకాలంగా ఈ గల్లీలో రోడ్డు లేకపోవడంతో వర్షాకాలంలో మరియు వివిధ సమయాల్లో మట్టి రోడ్డు లో పలు ఇబ్బందులు పడ్డామని..పోయిన సంవత్సరం పనులు ప్రారంభమై ఆగిపోవడంతో ఎంతో చింతించామని... ఇప్పటికైనా ఈ పనులు ప్రారంభం కావడం పట్ల ఆనందంగా ఉందని తెలియజేస్తూ.. ఈ వీధిలో నూతన విద్యుత్ లైన్లు గాని, వీధిలైట్లు గాని మరియు డ్రైన్ నిర్మాణం గానీ కౌన్సిలర్ భరత్ గారే వేయించారని.. ఆయన హయాంలోనే ఈ రోడ్డు కూడా పూర్తి కావాలని కోరుకున్నామని...అది ఇప్పుడు జరుగుతున్నడంపట్ల తమ హర్షాన్ని తెలియజేయడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్బుక్స్ పంపిణీ



ఘనంగా అబుల్ కలాజం అజాద్ జయంతి.

నేరేడుచర్లనవంబర్ 11( నిజం చెపుతాం న్యూస్):

భారతదేశపు మొదటి విద్యాశాఖ మంత్రి మౌలనా అబుల్ కలాం అజాద్ జయంతిని సోమవారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని రామాపురం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడవల్లి అనంతరెడ్డి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మదు. కందిబండ శ్రీనివాస్, యూసుఫ్, విశ్వనాథం, వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు మాధురి తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టర్ మీద జరిగిన దాడిని ఖండిస్తున టి ఎన్ జి వివో ఎస్ జిల్లా ఫోరం అధ్యక్షుడు పిడమర్తి ఇంద్ర బాబు

హుజూర్ నగర్ నవంబర్ 11 నిజం చెపుతాం

పంచాయతీ కార్యదర్శుల డిస్ట్రిక్ట్ ఫోరం సూర్యాపేట

విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ ఐఏఎస్ ని కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడిని మరియు కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని టీఎన్జీవోఎస్'తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల డిస్ట్రిక్ట్ ఫోరం సూర్యాపేట తీవ్రంగా ఖండిస్తున్నామని దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్ట పరిధిలో కఠిన శిక్షలు విధించాలని, జిల్లా అత్యున్నత అధికారైన కలెక్టర్ ప్రతీక్ మీద జరిగిన దాడి పట్ల ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులకు ప్రజాసేవలో రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని పరిష్కరించుకునే మార్గం ఉన్నదని అంతే గాని చట్టాన్ని తమ చేతిలో తీసుకొని అధికారుల మీద దాడులు చేయడం హేయమైన చర్యని దానికి టీఎన్జీవో ఎస్' తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల డిస్ట్రిక్ట్ ఫోరం సూర్యాపేట దీనిని తీవ్రంగా ఖండిస్తున్నదని తెలంగాణ పంచాయతీ సెక్రటరీ సూర్యాపేట జిల్లా పోరం అధ్యక్షుడు పిడమర్తి ఇంద్రబాబు తెలిపార పిడమర్తి ఇంద్రబాబు

తెలంగాణ పంచాయతీ సెక్రటరీ జిల్లా పోరం అధ్యక్షులు సూర్యాపేట

## సోమప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

శివనామ స్మరణాలతో మార్మోగిన శివాలయాలు.

భక్తి శ్రద్ధలతో కార్తీక మాస పూజలు.

నేరేడుచర్లనవంబర్ 11( నిజం చెపుతాంన్యూస్):

కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకోని నేరేడుచర్ల మండలం, పట్టణంలోని శివాలయాలు శివనామస్మరణాలతో మార్మోగాయి. మహిళలు వేకువజామునే పుణ్య స్థానాలు చేసి ఆలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలగించి ప్రత్యేక పూజలు నిర్వహంచిన అనంతరం పరమశివుడిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని సోమప్ప సోమేశ్వర ఆలయం, దిర్శించర్లలోని శివాలయం, పట్టణంలోని అన్నపూర్ణ విశ్వేశర ఆలయంలోని పూజారులు ఇరువంటి శ్రీనివాస శాస్త్రీ, పణికుమార్ శర్మ, ఉగ్రదండి శివప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీలు సభ్యులు పర్యవేక్షించారు.

## సీఎం రేవంత్ పై పేట పోలీస్ స్టేషన్లో పిర్యాదు..

సీఎం, మంత్రి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బి ఆర్ఎస్ శ్రేణుల డిమాండ్..

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 11 నిజం చెబుతాం న్యూస్

బి ఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ శ్రేణులు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సోమవారం పలువురు బి ఆర్ ఎస్ శ్రేణులు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు అందజేసి సీఎం రేవంత్, మంత్రి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు గౌడ్, కౌన్సిలర్లు తాహెర్ పాషా, మడిపెల్లి విక్రమ్, నాయకులు ఆకుల లవకుశ, బత్తుల జానీ యాదవ్, గండూరి కృపాకర్, బత్తుల రమేష్, అబ్దుల్ రహీం (పిల్లు), దేశగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా కుసుమాలు గురుకుల విద్యార్థులు

కోదాడ, (నడిగూడెం) నవంబర్ 11(నిజం చెపుతాం)

గురుకుల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ క్రీడా కుసుమాలుగా తయారవుతున్నారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి క్రీడల్లో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలలకు, గ్రామాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోదాడ ఎమ్మెల్యే నల మాద పద్మావతి రెడ్డి అన్నారు. నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారము 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల మార్చి ఫాస్ట్ ను స్వీకరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సావిత్రిబాయి పూలే, బిఆర్ అంబేద్కర్, ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. క్రీడల జ్యోతిని వెలిగించారు.

## పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వాలీబాల్ మరియు షటిల్ కిట్ అందించిన యువ న్యాయవాది గజ్జెల రాజు



నవంబర్ 11 బుగ్గారం (నిజం చెప్తాం) మద్దునూరు గ్రామానికి చెందిన యువ న్యాయవాది గజ్జెల రాజు తమ పదవ వార్డ్ కాలనీలో ఉన్నటువంటి విద్యార్థిని, విద్యార్థులకు, యువతి యువకులకు వాలీబాల్ మరియు షటిల్ కిట్ అందించడం జరిగింది. నేటి కాలంలో విద్యార్థులు మరియు యువతీ యువకులు పూర్తిగా సెల్ఫోన్లకు బానిసలుగా మారిపోయారు. సెల్ఫోన్ మాయలో పడి క్రీడలను వదిలేశారు కాబట్టి చదువుకునే విద్యార్థులకు ఆటలతోనే మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుంది కాబట్టి పిల్లలు ప్రతిరోజు క్రమం తప్పకుండా ఉదయం మరియు సాయంత్రం వ్యాయామం మరియు క్రీడల పట్ల శ్రద్ధ వహించాలని పిల్లలకు తెలియజేశారు.

# అంకితభావంతో విధులను నిర్వర్తించాలి...

### - నేరాల నియంత్రణకై పోలీస్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్ లు నిర్వహించాలి



వెల్గటూర్ నవంబర్ 11(నిజం చెపుతాం )వార్షిక తనిఖీల్లో భాగంగా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జగిత్యాల డి.ఎస్.పి డి.రఘు చందర్ పోలీస్ స్టేషన్ లోని స్టేషన్ రికార్డ్స్ , సి.డి.ఫైల్స్, ఇతర రికార్డ్స్ పరిశీలించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో ఎక్కువ గా నమోదయ్యే కేసుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా పోలీసు స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ, పోలీస్ స్టేషన్లలో 5ఎస్ ఇంప్లిమెంటేషన్, ఫంక్షనల్ వర్టీకాల్స్ గురించి కోర్ట్ డ్యూటీ , రిసెప్షన్ , పెట్రోల్ మొబైల్, టెక్ టీమ్స్ పనితీరు గురించి స్టేషన్ లోని సిబ్బంది తో మాట్లాడి మరియు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావలన్నారు. సైబర్ నేరాల విషయంలో ప్రభుత్వం, పోలీస్ వారు చేస్తున్న సూచనలను పాటించాలని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలని ఆదేశించారు. పోలీసులు అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్ లు నిర్వహించాలన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేర నియంత్రణలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అందుకు అనుగుణంగా ప్రజలకి వాటి ద్వారా కలిగే ప్రయోజనాలని అవగాహన కల్పించాలన్నారు. స్టేషన్ పరిధిలో జరిగే చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలపై కఠినంగా వ్యవహారించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భూ విషయాల్లో జోక్యం చేసుకోవద్దని అదేశిస్తూ కోర్ట్ ల ద్వారా సమస్యలని పరిష్కరం చేసుకునే విధంగా ప్రజలకి సూచించాలన్నారు.ఈ కార్యక్రమం లో ధర్మపురి సిఐ ఎ .రామ్ నర్సింహారెడ్డి గారు, వెల్గటూర్ ఎస్సై ఆర్. ఉమా సాగర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాలో కరాటే బెల్ట్ గ్రేటింగ్ టెస్ట్



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 11 ( నిజం న్యూస్) నవంబర్ 17 వ తేదీన 2024 మక్తల్ లో జరగబోయే కరాటే బెల్ట్ గ్రేటింగ్ టెస్ట్ కోసం నారాయణపేట జిల్లా లో ఈరోజు ఆదివారం ఉదయం డ్రాగన్ షోటోకన్ కరాటే డు స్పోర్ట్స్ వారు 200 మంది విద్యార్థులకు పరిశీలించడం జరిగింది %ఆ%దీనిలో శ్రీ నారాయణ హై స్కూల్ మరియు బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ ద్వారక హై స్కూల్ కాకతీయ హై స్కూల్ మరియు గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులకు కరాటే వ్యవస్థాపకులు ఇండియా చీఫ్ షిహాన్ సలాంబిన్ ఉమర్ గారి ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది మరియు చీఫ్ ఎగ్జామ్ విన్నర్ సి అంబ్రెష్ మాస్టర్ గారు తెలిపారు దీనికి ముఖ్య అతిథిగా శ్రీ గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ గారు విద్యార్థులకు కరాటే వలన కలిగే లాభాల గురించివివరించారు కరాటే నేర్చుకోవడం లో మంచి ఆరోగ్యం మరియు క్రమశిక్షణతో ఉంటారని సూచించారు మరియు నారాయణపేట జిల్లా కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్ ఎస్ శీను గారు కూడా హాజరు అయ్యారు శ్రీ నారాయణ హై స్కూల్ ప్రిన్సిపాల్ జి భరత్ కుమార్ గారు రావడం జరిగింది మరియు డ్రాగన్ షోటోకాన్ కరాటే డు స్పోర్ట్స్ సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం మరియు వైస్ ప్రెసిడెంట్ కె అంజన్ ప్రసాద్ మరియు టోర్నమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ సలీం మరియు కరాటే మాస్టర్స్ అనిల్ ,అశోక్ ,ధర్మ, నవీన్ ,తాయప్ప ,శ్రీనివాసులు ,అక్షర ,శ్రీ వెన్నెల ,సూరి మరియు ఫాతిమా పాల్గొనడం జరిగింది

## దుర్గ మల్లేశ్వర సత్యనారాయణపురం ముఖద్వారం ప్రారంభం, తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ నవంబర్ 11 ( నిజం చెబుతాం)పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతపూర్ లోని సత్యనారాయణపురం రోడ్ నెంబర్ 12 లో గల దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ సత్యనారాయణపురం ముఖద్వార ప్రారంభోత్సవ కార్యక్రమానికి దాత బోడిగె ఉదయ్ రాజ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్, నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,మేయర్ , డిప్యూటీ మేయర్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, బొడిగె రాందాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి



నవంబర్ 11 బుగ్గారం (నిజం చెబుతాం) బుగ్గారం మండలం లోని యశ్వంతరావు పేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులు మండల నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనంతరం గ్రామంలోని పృట చెరువును ఇరిగేషన్ అధికారులు మరియు మండల నాయకులతో పరిశీలించారు, ఈ సందర్భంగా ధర్మపురి మరియు బుగ్గారం మండలాలకు ఇట్టి చెరువు నుండి నీరు అందించవచ్చుని,చెరువులో పూడికతీత మరియు ఇతర మరమ్మతులు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని జన్మదిన వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 11( నిజం చెబుతాం జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి సోమవారం జన్మదినోత్సవ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కలిసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. అనంతరం వారి నివాసానికి వచ్చిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, అభిమానులతో కలిసి వారి నివాసం లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆమె అభివృద్ధిని ఆకాంక్షిస్తూ న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారి నీలం రెడ్డి, జనుంపల్లి వెంకటేశ్వర్రెడ్డి,నాంపల్లి సుధాకర్ రెడ్డి, వంజరి ప్రవీణ్ , సురేందర్ రావు ,రాజేందర్ రెడ్డి, సంజీవరెడ్డి,దమ్మాయిగూడ మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, పాకాలరాజన్న,పెద్ది నాగరాజు,పెద్ది సీను డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, బలనర్సింహ, నాగేశ్వర్రెడ్డి టిఆర్ఎస్ నాయకులు గడ్డం రవి, తవిడబోయిన గిరిబాబు, వెంకటరెడ్డి,సత్తిరెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు

## పెండింగ్ పనులు సత్వరమే ప్రారంభమయ్యేలా చూడాలి

### - నాచారం కార్పొరేటర్ సాయిజెన్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఉప్పల్ నవంబర్ 11 ( నిజం చెబుతాం) నాచారం డివిజన్ కు కొత్తగా ఏ ఈ గా నియమితులైన కీర్తి మరియు కొత్తగా నాచారం డివిజన్ కు డి ఈ గా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ లు నాచారం డివిజన్ కార్పొరేటర్ శ ా ం తి మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలవడం జరిగింది. ఈ సందర్భంలో కార్పొరేటర్ అధికారులతో పలు అభివృద్ధి పనుల విషయమై చర్చించడం జరిగింది. ప్రధానంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నున్న పాత బ్రిడ్జి స్థానంలో 94 లక్షల రూపాయలతో మంజూరైన కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అలాగే అంబేద్కర్ నగర్ కార్తికేయ నగర్ మధ్యలో పోచమ్మ గుడి వద్ద ఉన్న పాత బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి సుమారు 64 లక్షలు నిధులు మంజూరై సుమారు మూడు సంవత్సరాలు దాటింది ఆ పనులు కూడా సత్వరమే భారం ప్రారంభమయ్యేలా చూడాలని. అలాగే సరస్వతి నగర్ కాలనీలో పార్క్ డెవలప్మెంట్ కొరకు 16 లక్షల రూపాయలు మంజూరైన పనులు ప్రారంభించలేదని సత్వరమే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అలాగే అంబేద్కర్ నగర్ యువజన సంఘం భవనం కూడా దాదాపు మూడు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు పండ్లు ప్రారంభించలేదని సత్వరమే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇవి కాకుండా రైతు బజార్లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కొరకు అలాగే ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికను వైకుంఠధామంగా తీర్చిదిద్దేందుకు అలాగే పలు రోడ్లు తదితర విషయాలపై చర్చించడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారాస నాయకులు సాయి జెన్ శేఖర్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 11 ( నిజం న్యూస్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో తేదీ 11-11-2024 సోమవారము రోజు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్. అతను అసలుపేరు "మొహియుద్దీన్ అహ్మద్", 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకడు. అతను ప్రఖ్యాత పండితుడు, కవి. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడు.భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడు. తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విజయ మధుసూదన్ రావు హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ శశిరేఖ నరసింహ శిరీష నిర్మల శ్రీదేవి రఘురాం రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందిమళ్ళీ శ్రీ రాముడి పాలన వచ్చే రోజులు ముందే ఉన్నాయి

### - ఎమ్మెల్సీతాత మధు



భద్రాచలం నవంబర్ 11 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందిమళ్ళీ శ్రీ రాముడి పాలన వచ్చేరోజులుముందేఉన్నాయి.ఖచ్చితంగాతెలంగాణ లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారుపాలన వదిలి పక్క రాష్ట్రలలో ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి. మంత్రులుఅసలు రాష్ట్రంలో పాలన ఉందాఅని ప్రజలు ఆలోచిస్తున్నారుపార్టీ నుండి వెళ్లిన ఎమ్మెల్యేలు. నాయకులు ఎందుకు వెళ్లారో అని తలలు పట్టుకుంటున్నారు.పార్టీ నుండి వెళ్లిన ఎవరిని తీసుకొముప్రజలు మా వెంటే ఉన్నారు.మూసి నది అని తిరుగుతూ టమ్.పాస్.చేస్తున్నముఖ్యమంత్రి.రైతులకు రైతుబంద్ లేదు.భీమా లేదురైతాంగానికి నోట్లో మట్టికొట్టిన కాంగ్రెస్.కేవలం కేసీఆర్ ని తిట్టి పెద్దోడిని అవ్వాలనిమంత్రులుచూస్తున్నారుడైవర్షన్ రాజకీయాలకు కేరాఫ్ కాంగ్రెస్.పార్టీని ముందుకు తీసుకొని ప్రజల రావాల్సిన హక్కుల కొరకు పోరాటం చేస్తాం.ఇచ్చిన హామీలు అమలుకు పోరాటం చేస్తాం.లక్షలాది కార్యకర్తల సమూహమే గులాబీ సైన్యం.భద్రాచలం లో పాత్రికేయుల సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్.పాత్రికేయుల సమావేశంలో సీనియర్ నాయకులు మానే రామకృష్ణ. మండల కన్వీనర్ ఆకోజు సునిల్ కుమార్. కో కన్వీనర్ రేపకా పూర్ణ చందర్ రావు.బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు. వల్లూరు పల్లి వంశీకృష్ణ.రామకొండ రెడ్డి .మండల నాయకులు కోలా రాజు.ఐనాల రామకృష్ణ. దానియేలు ప్రదీప్.శివ.యువరాజ్. అంబటికర్రకృష్ణ.రమేష్.తదితరులు ఉన్నారు.

## వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇవ్వాలి




### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 11 ( నిజం చెబుతాం)వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా 6 వేల రూపాయలు ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో కాప్రా మునిసిపల్ కార్యాలయం నుండి ఈసీఐఎల్ చౌరస్తా వరకు జరిగిన ర్యాలీ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని వారికి మద్దతు తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని అలాగే మెట్రో ల్లో వికలాంగుల పాసులు అనుమతించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డు మిర్పెట్ కార్పొరేటర్ ప్రభుదాస్ వికలంగుల సమాఖ్య ప్రతినిధులు బాబు జానీ కుంటి అంజి, లక్ష్మి, చంద్ర శేఖర్, పాండు నాయక్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదపు బాధితులకు ఆర్థిక తోడ్పాటును అందించిన "ఎమ్మెల్యే తెల్లం





భద్రాచలం నవంబర్ 11(నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: దుమ్ముగూడెం మండలంఅగ్ని ప్రమాదపు బాధితులకు ఆ ర్ధిక తోడ్పాటును అందించిన ఎమ్మెల్యే తెల్లం.బాధిత కుటుంబాలకు భరోసాగా నిలిచిన వైనం.దుమ్మగూడెం మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలోని ఇద్దరు నిరుపేదలకు%ళి%మిడియం రాజేష్-మిడియం సవిత%రి% సంబంధించిన గడ్డిళ్ళు ప్రమాదపుశాత్తు పూర్తిగా ధ్వంసమై సర్వమూ కోల్పోయి కట్టుబట్టలతో అభాగ్యులగా నిలిచిన సంఘటన చోటుచేసుకొనగా.విషయం తెలుసుకున్న ప్రజానాయకులు ఎమ్మెల్యే నియోజకవర్గ పరిధిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీవారి సహకారంతో సదురు భాదితులకు తక్షణసాయంగా అవసరపడేఇంటి సామాగ్రినిత్యవసర సరుకులుమరియు కొంత నగదు'నుఅందిస్తూ.త్వరలోనే మంజూరుకానున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అవకాశం కల్పిస్తామని చెబుతూమానవత్వానికి ప్రతీకగా సేవాదాతృత్వం చాటుకున్న స్థానిక శాసనసభ్యులు ప్రజాసేవకులు తెల్లంవెంకటరావుఈకార్యక్రమంలోఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి సూర్యనారాయణనాగేశ్వరరావుదుమ్మగూడెంసబ్ఇన్స్పెక్టర్వెంకటప్పయ్యకాంగ్రెస్.పార్టీనాయకులు-కార్యకర్తలు-లచ్చిగూడెం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆహా కిచెన్స్ హోటల్ ను ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 11( నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ రిలయన్స్ సూపర్ మార్కెట్ పక్కన ఏర్పాటు చేసిన ఆహా కిచెన్స్ నూతన హోటలను ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ హోటల్ యువ యజమానులు చైతన్య ,మురళి నీ అభినందిస్తూ ప్రభుత్వ ఉద్యోగాల గురించి వేచి చూడకుండా స్వయం ఉపాధి ఏర్పరచుకున్నందుకు అభినందిస్తూ నాణ్యమైన తిను పదార్థాలను సరసమైన ధరలో ప్రజలకు అందించాలని, ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని కొనియాడారు,కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొదలగువారు పాల్గొన్నారు,

# నాలాపై నిర్మాణం చేసిన సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలి




రామగుండం నవంబర్ 11.(నిజం చెపుతా%శీ%) నాలాపై ఉన్న అన్ని నిర్మాణాలపై ఒకే రకమైన చర్య తీసుకోవాలి. ఇంచార్జ్ కమిషనర్ ని, కోరిన ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య.రామగుండం కార్పొరేషన్ పరిధిలో అక్రమంగా ప్రధాన నాలను కుదించి దానిపై భవన నిర్మాణాన్ని చేపట్టిన సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవడంతో పాటు,ఆ నిర్మాణాన్ని తొలగించాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏ ఐ వై ఎఫ్) పక్షాన రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ కి ,వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎఫ్ సి ఐ మరియు ప్రజల అవసరాల రీత్యా వ్యర్థాలను వదలడానికి పారిశ్రామిక ప్రాంతంలో ప్రవహిస్తున్న, ప్రధాన నాలా 30 నుండి 40 ఫీట్లు వెడల్పు ఉండేదని,అయితే ఈ ప్రధాన నాలను సాయిలీల బార్ అండ్ రెస్టారెంట్ నిర్మించడానికి ఐదు నుండి 10 ఫీట్లకు కుదించి ఎలాంటి సెట్ బాక్ వదలకుండా,సాయి లీల బార్ అండ్ రెస్టారెంట్ వారు భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో.. ఆసాల నవీన్, సాదుల శివ,రాణవేణి, సుధీర్ ఉన్నారు.

# తూడుకుర్తి నుండి తల్పునూర్ వరకు రోడ్డు పై గుంతలు పూడ్చివేత



రేవల్లి మండలం రిపోర్టర్ 11(నిజం చెపుతాం) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం నుండి తల్పునూర్ గ్రామానికి బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలకు, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇట్టి విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎమ్మెల్యే తన స్వంత నిధులతో రోడ్డు పై గల గుంతలను పూడ్చడం కొరకు నిధులు మంజూరు చేసి మట్టి వేయించడం ప్రారంభిచారు, ఈ యొక్క కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జి నర్సింహా గారు,మాజీ వైస్ ఎం పి పి ఎక్కే వెంకటేష్ , కాళ్ళ శ్రీనివాసులు,తప్పేట యాదయ్య, వద్దెమాన్ రాములు,కంపిల్ల బాలరాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు, రోడ్డుకు నిధులు మంజూరు చేసినందుకు మేఘారెడ్డికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు


# ఖబర్దార్ కేటీఆర్...

## - ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 11 (నిజం చెపుతాం) సీఎం రేవంత్ రెడ్డి పై రెచ్చగొట్టే వాక్యాలు చేస్తే చూస్తూ ఊరుకోం కేటీఆర్ కు అధికారం పోయిన అహంకారం తగ్గలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రెచ్చగొట్టే వాక్యాలు చేస్తే చూస్తూ ఊరుకోమని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్ హెచ్చరించారు. కులగణపై మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్ కు లేదన్నారు. కులగనపట్ల దేశవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై రెచ్చగొట్టే వాక్యాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని చేతగానితనంగా అనుకుంటే రుచి చూపిస్తామని కొంకి వెంకటేష్ ఘాటుగా స్పందించారు

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి



## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 11 (నిజం చెపుతాం) ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, జడ్పీ సీఈఓ యాదయ్యలతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

## - ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ.

ఏటూర్ నాగారం నవంబర్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి.చిత్ర మిశ్ర ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (13) దరఖాస్తులను .కే. భీమ్ రావ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐ.టీ.డీ.ఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. 1.బ్రాహ్మణ పల్లి గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా కే.చేరన్ తండ్రి చిలక రావు గురండే ఆపరేషన్ అయినందున ఆర్థిక సహాయం ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 2.ఆకుల వారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందిన బద్దుల సమ్మక్క భర్త ముత్తయ్య నాకు ఉపాది కల్పించుట గూర్చి 3.మరిపెడ గ్రామం మాధవ రావు పల్లి మండలం ములుగు జిల్లా కి చెందిన వారు డిప్యుటేషన్ గూర్చి. 4.పులిశే బాలకృష్ణ తుడం దెబ్బ ఎస్టీ కలియని ఎక్స్ రోడ్ పీవో బంగ్లా దగ్గర కరెంటు (3) స్థంబాలు వేయించి వీధి లైట్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 5.పోడెం శోభన్ డివిజన్ అద్యక్షులు ములుగు జిల్లా సర్వాయి గ్రామం లో సారలమ్మ గుడి కి రంగులు వేయుట పరిసరాలు శుభ్రం చేయుట నీటి సౌకర్యం కలిపించుట మరియు త్రీ ఫేస్ కరెంట్ లైన్ ఏర్పాటు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 6.పోడెం శోభన్ డివిజన్ అద్యక్షులు ములుగు జిల్లా బుట్టాయిగూడెం గ్రామము నుండి సర్వాయి గ్రామము వరకు రోడ్డు మరమత్తు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 7. ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా బండ రామా దేవి భర్త రవీందర్ హెచ్ ఎన్ టిసి, లేదా ఐటిడిఏ లో ఉపాది కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 8. ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా నగవాత్ లక్ష్మి భర్త పర్తి నాయక్ గర్దిన్ పని ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 9. వాడగూడెం గ్రామం మంగాపేట మండలం ములుగు జిల్లా కి చెందినా మది సతీష్ తండ్రి పేరు సత్యం 7.00 గల భూమిలో ఫామాయిల్ మొక్కలు మంజూరు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 10. బీరెల్లి గ్రామం తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చెందినా అన్నోతు బద్రు తండ్రి బాల్య జి.సి.సి. డీలర్ కాంట్రాక్ట్ సేల్స్ మెన్ గా పని చేయుచున్నాను జి.సి.సి. నర్సంపేట బ్రాంచ్ ఆఫీస్ కు ట్రాన్స్ఫర్ చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 11. మామిడిగూడెం గ్రామ మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా జెజ్జరి వెంకటమ్మ భర్త సమ్మయ్య గిరివికాసం క్రింద బోరు వెల్ మంజూరు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 12.వాడగూడెం గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా మడి సతీష్ తండ్రి గిరివికాసం క్రింద అటవీ హక్కుల భూమి లో బోరువేల్ మంజూరు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 13. చుంచు పల్లి గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా కుర్సం స్వప్న తండ్రి నరసింగ రావు విద్యా సంస్థ లో ఉపాది కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.ఈ కార్యక్రమంలో వై.పోచం డిప్యూటీ డైరెక్టర్ ఐ.టి.డి.ఏ.ఏటూర్ నాగారం. శ్రీ.డా.కే.క్రాంతి కుమార్ డిప్యూటీ డిఎం హెచ్ఓ , .అనిల్ డిటి (ఎస్డీసి) ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం , ఎమ్.సురేష్ బాబు స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎస్వో ఐ.టి.డి.ఏ.ఏటూర్ నాగారం .ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆర్.ఐ.టి.ఐ. ఏటూర్ నాగారం కొండల్ రావ్ జే.డి.ఎం ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం కిరణ్ కృష్ణా రావ్ సీనియర్ అసిస్టెంట్/లైజన్ ఆఫీసర్ లీగల్ సెల్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం .ప్రభాకర్ %రాజు% ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం మరియు కే.ప్రభాకర్ పెస కో %-% ఆర్డినేటర్ ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం,మరియు ఇతర సంబంధిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# కొందరు జర్నలిస్టులు రాసిన వార్తలపై నిప్పులు చెరిగిన ఉద్యోగ సంఘాలు

- మానుకోట పట్టణంలో మొట్టమొదటిసారి ప్రభుత్వ అధికారులపై తప్పుడు వార్తలు రాస్తున్నారని కొంతమంది జర్నలిస్టులపై జిల్లా ఉద్యోగ సంఘాలు కలెక్టరేట్లో లంచ్ అవర్లో ధర్నా నిర్వహించారు.
- గతంలో ఉద్యోగస్తులకు, పాత్రికేయులకు మంచి సంబంధాలు ఉండేవి.
- కొందరు విలేకరుల తప్పుడు వార్తలతో ఇబ్బందులకు, మానసిక వేదనకు గురవుతున్నామని ఉద్యోగ సంఘాలు వాపోతున్నాయి.
- తప్పుడు వార్తలు రాసే కొందరు విలేకరులపై చర్యలు తీసుకోవాలని జిల్లాలోని ఉద్యోగ సంఘాలు నినాదాలు చేశారు.
- తదుపరి పాత్రికేయుల ఐ ఎం ఐ హాలులో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.
- తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్



## యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ రఫీ పేర పత్రికా ప్రకటన విడుదల.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 11,( నిజం న్యూస్)తప్పుడు వార్త కథనాలు రాసి అధికారులను, సిబ్బందిని ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు చర్యలు తీసుకోవాలి.తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రఫీ.అతి త్వరలో జిల్లా నుండి లాంగ్ లీవ్ పెట్టి ఫోను ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి అనే తప్పుడు వార్తా శీర్షిక రాసిన జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారిపై ఇలాంటి వార్తలు రాయడం ద్వారా నిజమైన జర్నలిస్టులకు, ప్రజలకు తప్పుడు సమాచారం వెళు తుందన్నారు,ఏదైనా శాఖా పరమైన వార్త రాసేముందు సంబంధిత అధికారి శాఖ హెచ్ఓడి ద్వారా వివరణ తీసుకుని వార్తలు రాయాల్సి ఉంటుంది.గత కొంతకాలంగా కొంతమంది జర్నలిస్టులమని చెప్పుకుంటూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ, జిల్లా వ్యాప్తంగా అన్ని మండల స్థాయి అధికారుల ను, మహబూబాబాద్ తహసిల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతూ మహిళా ఉద్యోగులను, అధికారులను, సిబ్బంది, వ్యక్తిగత విషయాలు పై ఇబ్బంది పెడుతున్నట్లు, పోలీసు సిబ్బందిని,సైతం బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లుగా,జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ గార్లపై అనేక తప్పుడు వార్తలు నిరాధారమైనవి, ప్రింటింగ్ కానీ పిడిఎఫ్ పేపర్లలో వార్తా కథనాలు రాస్తూ వారి యొక్క మనోభావాలకు ఇబ్బంది కలిగిస్తూ వార్తలు రాస్తున్నారని,సంబంధిత దినపత్రికలలో భౌతికంగా వార్తలు లేకుండా పిడిఎఫ్, లలో అట్టి తప్పుడు వార్తలు వస్తున్నట్లు గమనించినైనది.ఇలాంటి విలేకరుల వలన నిజమైన ఉన్నతమైన విలేకరులకు అవమానం జరగడం వారి యొక్క పరువు ప్రతిష్టలు పోతున్నాయని సాక్షాత్ జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మా దృష్టికి తీసుకురావడం జరిగింది.ఎలాంటి అర్హతలు లేకున్నా తప్పుడు వార్త కథనాలు రాస్తున్న వారిపై చట్టపరమైన తీసుకోవాలని, మహమ్మద్ రఫీ కోరారు, అంతకుముందు జిల్లా ఎస్పీని కలిసి సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకోవాల్సిందిగా ఫిర్యాదు చేశారు, అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాన్ గెజిటెడ్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం, అన్ని విభాగాలు ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు,పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వివిధ సంఘాల నాయకులు డిపిఆర్ఓ కు మద్దతు పలుకుతూ ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు,ఈ కార్యక్రమంలో ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు భగవాన్ రెడ్డి, టీఎన్జీవో స్ జిల్లా అధ్యక్షుడు వడ్డబోయిన శ్రీనివాస్, టీజీవో ప్రధాన కార్యదర్శి కొప్పు ప్రసాద్, తహసిల్దార్లు సునీల్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, నారాయణమూర్తి, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, డిజిఓ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ నరేష్, ట్రెజరీ ఎన్జీవోస్ నాయకుడు వెంకన్న, ఫిరోజ్, సునీల్, జిల్లా అధికారులు అన్ని విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 11 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ఆర్ కాంప్లెక్స్ లొ మోనా అబ్దుల్ కలాం గారి జయంతి ఘనంగా నిర్వహించారు.కల్వకుర్తి మునిసిపల్ చైర్మన్ సత్యం వైస్ చైర్మన్ షాహెద్ ఆయన చేసిన మంచి పనులు గుర్తు చేశారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ సౌదీ అరేబియాలోని మక్కాలో నవంబర్ 11, 1888న అబుల్ కలాం గులాం ముహియుద్దీన్ పేరుతో జన్మించారు . అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ప్రఖ్యాత ఇస్లామిక్ పండితుడు, అతను అతని ప్రారంభ సంవత్సరాల్లో ఆజాద్‌ను అతని ఆధ్వర్యంలోకి తీసుకువచ్చాడు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖా మంత్రి స్వాతంత్ర్యం తరువాత, ఆజాద్ విద్యా మంత్రిగా నియమితుడయ్యాడు , అతను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో 1958 వరకు ఒక దశాబ్దం పాటు కొనసాగాడు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షహీద్, మాజీ మున్సిపల్ చైర్మన్,తహార్ అలీ,అహ్మద్ అలీ, భోజ్జి రెడ్డి, అశ్వక్,ఖాదర్,సాదిక్ అలీ,నిజాం,షకీల్, ఖలీద్,ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 11 (నిజం చెపుతాం)




అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆజాద్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతరత్న కలాం భారతదేశ తొలి విద్యామంత్రిగా పనిచేస్తూ ఆయన రూపొందించిన విద్యావిధానం దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడిందని చెప్పారు. సమైక్యతా వాది ఆజాద్ మతసామరస్యాన్ని ఆచరించి చూపించారని కొనియాడారు.కార్యక్రమంలో జడ్పీ సీఈఓ యాదయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...

## - తలకొండపల్లి మండలం పరిధిలోని కొన్ని గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.

కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 11 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి మండలం పరిధి లోని గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి తలకొండపల్లి మండలంలో 11 గంటలకు పడకల్ గ్రామంలో, 11:30 నిమిషాలకు తలకొండపల్లి గ్రామంలో 12:15 నిమిషాలకు వెల్జాల్ లో వడ్ల కొనుగోలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్ గ్రామం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణ రెడ్డి.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, తో పాటు సింగల్ విండో చైర్మన్ కేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, పీసీసీ కిసాన్ సెల్ నాయకులు డి మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ కూడా రవికుమార్, మాజీ



ఎంపీటీసీ మల్లె కేడి అంబాజీ ఏ భగవాన్ రెడ్డి , మాజీ సర్పంచులు పి రమేష్ యాదవ్ వి జైపాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచులు బి నర్సింలు, ఎం.ఏ. అజీజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెన్నకేశవులు, కాంగ్రెస్ నాయకులు సి. వెంకట్ రెడ్డి, టి. ప్రదీప్ రెడ్డి, ఏ రవి కిరణ్ రెడ్డి, వి.రాజు, పులిజాల విష్ణు, చింతకాయల లక్ష్మణ్, ఆర్ శ్రీశైలం, ఆర్ సాయి కిరణ్, ప్రసాద్, ఎన్ స్వామి, రాములు గౌడ్, పబ్బతి వెంకటయ్య, ఎస్ విజయ్ కుమార్, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### - పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్



రామగుండం నవంబర్ 11 (నిజం చెపుతాం)అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఇంజనీరింగ్ అధికారులను,కాంట్రాక్టర్ లను ఆదేశించారు. సోమవారం ఉదయ%శీ% రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని,వివిధ డివిజన్ లలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. మార్కండేయ కాలనీలో పెద్ద కాలువ నిర్మాణ పనులు,దుర్గా నగర్ లో పూర్తయిన సి సి రోడ్డు పనుల,ప్యాచ్ వర్కులు,గౌతమి నగర్ నుండి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్స్ వరకు జరుగుతున్న మీడియన్ నిర్మాణ పనులు,ఖాజీపల్లి లో భూ గర్భ మురుగునీటి కాలువ నిర్మాణ పనులు,సప్తగిరి కాలనీలో పూర్తయిన సి సి రోడ్డు ను పరిశీలించారు.రాజీవ్ రహదారి వెంబడి వైద్య కళాశాల సమీపంలో ఎన్ పి డి సి ఎల్ సంస్థ వేసిన,విద్యుత్ స్థంబం కారణంగా ఏర్పడిన నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో.. నగర పాలక సంస్థ ఇ ఇ రామన్,డి ఇ జమీల్ అహ్మద్,ఎ.ఇ. షోయమ్ మీర్ తదితరులు ఉన్నారు.

# మీరు భయపడకండి.. మీ రక్షణ కోసమే- మేమున్నాం

### - పోలీస్ కమిషనర్

రామగుండం నవంబర్ 11 ( నిజం చెపుతా%శీ%)మీరు భయపడకండి.. ధైర్యంగా ఉండండి.. వెంటనే మమ్మల్ని సంప్రదించండి... మీ రక్షణ కోసమే - మేమున్నాం: పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.రామగుండం కమీషనరేట్ పోలీసు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ వారిచే రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్ విభాగానికి జారిచేయబడిన టీజింగ్,ర్యాగింగ్,వర్క్ ప్లేస్ హరస్మెంట్,సోషల్ మీడియా హరస్మెంట్, తల్లితండ్రులు,పిల్లలపై దృష్టి అవగాహన సంబందించిన గోడ పత్రికలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి అధికారులు,షీ టీమ్ సిబ్బంది తో కలిసి పోస్టర్స్ ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ....ఎవరైనా మిమ్మల్ని ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ స్నాప్ చాట్ టెలిగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు,లైంగిక వేధింపులకు గురిచేసిన,మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేసిన,మీరు పని చేస్తున్న ప్రదేశంలో ఎవరైనా మీ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన వెంటనే షీటిమ్స్ వారిని సంప్రదించాలని మీరు పని చేసే ప్రదేశాలలో స్వేచ్ఛగా మరియు సురక్షితంగా పనిచేయడం ఒక మహిళ ఉద్యోగిగా మీ హక్కు అని,పిల్లల విద్యార్థినిల యువతుల,మహిళల రక్షణే ప్రధాన లక్ష్యం అని మీరు ఎవరివలనైనా ఇబ్బందికి గురైతే భయపడకండి..ధైర్యంగా ఉండండి..వెంటనే డయాల్ 100,స్థానిక పోలీస్ అధికారులను, రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్స్, వాట్సాప్ 6303923700, ఫేస్ బుక్ : షీ టీం రామగుండం,ట్విట్టర్ : షీ టీం ఆర్జీఎం, ఇన్స్టాగ్రామ్: షీ టీం ఆర్ జి ఎం ల ద్వారా.. సంప్రదించండి. మీ రక్షణ కోసమే - మేమున్నాం అని తెలిపారు.తల్లిదండ్రులు రోజు కాసేపు మీ పిల్లలతో మాట్లాడండి,సరదాగా సమయం కేటాయించాలి. సమాజంలోని మంచి చెడుల గురించి అర్థమయ్యేలా వారికీ చెప్పండి,పిల్లలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల గురించి పూర్తి అవగాహన కలిపించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, మంచిర్యాల జోన్ సిటీ ఇన్చార్జి ఎస్ఐ హైమ, పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధి,షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రమంగా చందాల రికవరీ పై ఉన్న చిత్తశుద్ధి-ఆదాయ పన్ను రాయితీ మరియు ప్లేడే, పీహెచ్డీ ల మీద ఉండదా?

### - మంద నరసింహారావు సీఐటీయు



రామగుండం నవంబర్ 11 (నిజం చెపుతాం)సింగరేణిలో కార్మిక గుర్తింపు సంఘం గా గెలిచి,పది నెలలు అయిపోయిన కూడా కార్మికుల సమస్యలు మరియు ఇచ్చిన హామీల మీద ఎటువంటి స్పందన లేకపోవడం వలన, కార్మికులలో అసంతృప్తి మొదలైందని,కోల్ ఇండియాలో 2011 లో పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ రాయితీ అగ్రిమెంట్ జరిగిందని,అప్పటినుండి కోలిండియా వ్యాప్తంగా కార్మికులందరికీ రాయితీ కల్పిస్తున్నారని,సింగరేణి లో అధికారులు కూడా వారి అగ్రిమెంట్ ప్రకారం గా రాయితీ తీసుకుంటున్నారని,ఇట్టి అగ్రిమెంట్ కోల్ ఇండియాలో జరిగినప్పుడు 2011 లో సింగరేణిలో గుర్తింపు సంఘం ఇప్పుడున్న ఏఐటీయూసీ యే ఉందని గత ఎన్నికలలో కూడా ఆదాయ పన్ను రాయితీ కల్పిస్తామని చెప్పుకొని గెలిచారని,స్ట్రక్చర్ మీటింగ్ లతో సంబంధం లేకుండా..2021లో టీబీజీకేస్ గుర్తింపు సంఘం గా ఉన్నప్పుడు, ప్లేడే, పీహెచ్డీ మీద ఆంక్షలు పెట్టారని అట్టి ఆంక్షలు ఎత్తివేయడం కొరకు ఇప్పుడు గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ స్ట్రక్చర్ మీటింగ్ అనే సాకు చెప్తున్నారు.అని యాజమాన్యంతో మంచి సానుకూలత ఉంది కాబట్టే గుడి పేరు మీద చందాలు వసూలు చేశారని ఇట్టి సానుకూలతను కార్మికుల కొరకు ఉపయోగిస్తే బాగుంటుందని ఇప్పటికైనా కార్మికుల కోసం ఆలోచించి వెంటనే ప్లేడే పిహెచ్డి ల పైన ఆంక్షలు ను ఎత్తివేసి,స్ట్రక్చర్ మీటింగులు ఏర్పాటు చేసి ఇతర అలవెన్స్ (ఫిరెక్స్ పై) ఆదాయ పన్ను రాయితీ మరియు కార్మికులకు ఇచ్చిన హామీలపై కృషి చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మంద నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 28 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన సిపి

రామగుండం నవంబర్ 11 (నిజం చెపుతాం) రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో పనిచేస్తున్న 1996 బ్యాచ్ లో ఎంపికైన ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్,టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి,ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, పీసీఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్ లు ఈరోజు తో 28 సంవత్సరాల పోలీస్ సర్వీస్ పూర్తయిన సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ఐజిని, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సిపి అధికారులతో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని,గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు,ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్,టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి ట్రాఫిక్ ఏసిపి నరసింహులు,పీసీ ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్ లు పాల్గొన్నారు.





# మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలి

### - వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం నీతి ఆయోగ్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టింది.
### - కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.




ఏటూరునాగారం(ములుగు) నవంబర్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలని, 2028 సంవత్సరం నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానంలో ఉండే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం ములుగు జిల్లా పర్యటన లో భాగంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ గారికి, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పి శబరిష్, ఐటిడిఏ పి. ఓ. చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ ఎన్. వెంకటేష్ లు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.అక్కడ నుండి బయలు దేరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమం పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధిని వివరించి సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ, రామప్ప గురించి వివరించారుఈ సందర్భంగా కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లాలో ఉన్న వెనుకబడిన మండలం కన్నాయిగూడెంలో నీతి సూచికలను జూలై నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన సంపూర్ణత అభియన్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీతి అయోగ్ జిల్లాలో సూచించిన ఆరు ఇండికేటర్లను మరియు మండలంలో సూచించిన ఇండికేటర్ లను పురోగతి వాటి అమలులో ఎదురవుతున్న సమస్యల గురించి అధికారులకు అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ దేశ సమగ్ర అభివృద్ధి కోసం సంక్షేమ ఫలాలు అందరికీ అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు2018 సంవత్సరంలో భారతదేశం ఆర్థిక ప్రగతిలో 11వ స్థానంలో ఉండేదని ప్రస్తుతం ఐదవ స్థానానికి చేరిందని, 2028 సంవత్సరానికి మూడవ స్థానానికి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. దానిలో భాగంగానే దేశవ్యాప్తంగా నీతి ఆయోగ్ ద్వారా సంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి చేపట్టడం జరిగిందని తెలిపారుదేశంలోని వెనుకబడ్డ ప్రాంతాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగిందని తెలిపారు.సంపూర్ణత అభియాన్ లో భాగంగా ముఖ్యంగా వెనుకబడ్డ ప్రాంతాలలో కనీస అవసరాలు విద్య, వైద్యం, ఆరోగ్యం , పారిశుధ్యం అంశాలలో అభివృద్ధికి మొదటగా 2018 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 112 జిల్లాలను ప్రామాణికంగా తీసుకొని అమలు చేయడం జరిగినదని తెలిపారు. తదుపరి 2023 సంవత్సరం లో దేశవ్యాప్తంగా 500 ప్రత్యేక బ్లాక్ లను గుర్తించి ఆ ప్రాంతాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రం లో 10 బ్లాక్ లను ఎంచుకోవడం జరిగిందని, అందులో భాగంగానే ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలాన్ని ఎంచుకోవడం జరిగిందని ఆరు ప్రామాణిక అంశాలుగా తీసుకొని లక్ష్యాన్ని ఏ మేరకు చేరుకోవడంలో ఎలాంటి అవాంతరాలు తలెత్తుతున్నాయి తదితర అంశాలను తెలుసుకోవడం కోసమే ఈరోజు ములుగు జిల్లాకు రావడం జరిగిందని పేర్కొన్నారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై పూర్తిస్థాయిలో అందరికీ అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. మళ్లీ త్వరలోనే సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై సమీక్ష సమావేశం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ప్రాంతం మొదటి స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.అనంతరం వెంకటాపూర్ మండలంలోనీ లింగాపూర్ గ్రామం నంది పహాడ్ గుత్తి కాయ గూడెంలో సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధి చేయబడిన స్వచ్ఛమైన తాగునీటి కోసం బోర్వెల్, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ టాయిలెట్లు, కమ్యూనిటీ షెడ్, కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కేంద్ర హెూం వ్యవహారాల శాఖ పి.ఎస్. ఆంధ్ర వంశి ఐఎఎస్ , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఐటిడిఏ పి. ఓ. చిత్ర మిశ్రా లతొ కలసి పరిశీలించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రంను సందర్శించి చిన్న పిల్లలకు అన్న ప్రసన, గర్భిణీ స్త్రీలకుశ్రీమంతం,విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. కేంద్ర మంత్రి ప్రజలతో సూచిక అమలు వివరాలను తెలుసుకున్నారు. 12 సూచికలైన విద్య, వైద్యం, వ్యవసాయం పౌష్టికాహారం, సామాజిక అభివృద్ధి రంగలో లో భాగంగా ప్రతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ప్రతి సెకండరీ పాఠశాలలో విద్యుత్ కనెక్షన్, వైద్యంలో గర్భిణీ నమోదు మొదటి మూడు నెలలలో బిపి మరియు డయాబెటిస్ స్క్రీనింగ్, చిన్నపిల్లల టీకాల విషయం గురించి ఆరా తీశారు. వ్యవసాయ రంగంలో రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ, సామాజిక అభివృద్ధిలో ప్రతి మహిళా సంఘానికి లోన్ల పంపిణీ, జిల్లా మరియు మండలము పౌష్టికాహారంలో ఐసీడీఎస్ నమోదైన ప్రతి గర్భిణీ పౌష్టికాహారం అందించాలని సంపూర్ణత అభియాన్ ముఖ్య ఉద్దేశం, ప్రతి చిట్టచివర ఉన్న అభివృద్ధికి దూరంగా ఉన్నా ప్రదేశాలలో నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని నీతి అయోగ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రోగ్రాం గురించి ఆరా తీశారు. సంపూర్ణత ముఖ్య ఉద్దేశం 100% నీతి ఆయోగ్ సూచించిన ఇండికేటర్లను ప్రతి చివరి వ్యక్తికి అందేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు.లింగాపూర్ గ్రామంలో రైతులతో మరియు మహిళా స్వయం సంఘాలతో గర్భిణి స్త్రీలతో వారికి కేంద్రం నుంచి మరియు రాష్ట్రం నుంచి అందుతున్న పథకాల గురించి చర్చించారు.జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ జిల్లా లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఫలితం గా మాతృ మరణాల రేట్, శిశు మరణాల రేటు తగ్గాయని పేర్కొన్నారు. సమ్మక్క, సారలమ్మ యూనివర్సిటీ తరగతులు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ముందుకు పోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు అధికారులు కృషి చేస్తున్నట్లు తెలిపారు.మంత్రి, పి.ఎస్.లను శాలువా తో కలక్టర్ సత్కరించారు. ఆదివాసీ చిత్రాలకు సంబంధించిన జ్ఞాపకాలను బహుకరించారు.ఈ కార్యక్రమములో జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే ను విజయవంతంగా నిర్వహించాలి

### - కలెక్టర్ సత్య శారదా దేవీ



చెన్నారావు పేట్ రిపోర్టర్ నవంబర్ 11(నిజం చెపుతాము )చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి గ్రామాన్ని సందర్శించి ఇంటింటికి జరుగుతున్న కుటుంబ సర్వేను పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి ఎనిమరేటర్ లు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనా కుటుంబ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని అధికారులతో కలిసి సమగ్ర కుటుంబ సర్వేలు పరిశీలించి విజయవంతం చేయాలని అన్నారు సర్వే జరిగే సమయం సంబంధిత ప్రజలకు ముందుగానే తెలిసేలా ప్రచారం చేయాలనీ కలెక్టర్ అధికారులకు సూచించారు సర్వే కాలం లో ప్రతి కుటుంబం దగ్గర సంపూర్ణంగా వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రజల నుంచి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు సర్వే పట్ల ప్రజలకు ఉన్న ఆపోహాలను తొలగిస్తూ అవగాహన కనిపించాలని ఈ సర్వ కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలు కట్ కావనీ గ్రామ ప్రజలకు తెలియజేయాలని సర్వే సంబంధిత వివరాలు సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు ఏ ఒక్క ఇంటిని వదలకుండా సర్వే నిర్వహించాలని ఎటువంటి సమస్య తలెత్తినా వెంటనే పై అధికారులకు ఎన్ని మారేటర్లు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఫణి కుమార్ మండల అభివృద్ధి అధికారి నల్ల శ్రీవాణి పంచాయితీ కార్యదర్శి నాసం వీరన్న గ్రామ ప్రజలు నెలుగొండ సూరయ్య చెవ్వ రవి తదితరులు పాల్గొన్నారు

# దర్గాకు ప్రహరీ గోడ నిర్మాణం చేస్తానని ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ

గార్ల, నవంబర్ 11, నిజం న్యూస్:- గార్ల మండల పరిధిలోని డోర్నకల్ ప్రధానంగా ఉండే, వెళ్లే రహదారిలో ఉన్న అనేక సంవత్సరంల నుండి ఉన్నటువంటి ముస్లిం సోదరుల అందరికీ దర్గా గుడికి స్మశాన వాటిక కు రహదారి లేక అనేక ఇబ్బందులకు ముస్లింలు భక్తులు ఇబ్బందులు పడుతున్నందున అట్టి దర్గాకు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, వినతి పత్రాన్ని అందజేస్తున్న గార్ల మజీద్ కమిటీ సభ్యులు



మజీద్ ప్రెసిడెంట్ ఎండి షఫీ యుద్దీన్, వైస్ ప్రెసిడెంట్ ఎండి రహీం ఖాన్, ఏండి.హమీద్, ఎండీ. మునీర్, ఎండీ,జిలాని, ఎండి ఖదీర్, మౌలానా, ఇమ్రాన్, ఎస్ కే యాకుబ్ పాషా,తదితరులు పాల్గొన్నారు. వెంటనే పరిశీలించి ప్రహరీ గోడ నిర్మాణం కొరకు కృషి చేస్తానని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ ఇచ్చినట్లు ముస్లిం సోదరులు తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

ఏటూరునాగారం(ములుగు) నవంబర్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్యం కేంద్ర పరిధిలోని మల్లం పల్లి ఆరోగ్య ఉప కేంద్ర%శీ% మరియు బండారుపల్లి ఉప కేంద్రాలను , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు ఆకస్మిక తనిఖీ చేశారు.ఉపకేంద్రంలోని సిబ్బంది సమయపాలన పాటించాలని, ఉపకేంద్రానికి వచ్చే రోగులను ఆప్యాయతతో పలకరించి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. జాతీయ కార్యక్రమాల పనితీరును అడిగి తెలుసుకుని



100% లక్ష్యాలను సాధించాలని లేనియెడల శాఖ పరమైన చర్యలు తీసుకో పడుతాయని తెలిపారు . ఉప కేంద్రాల యొక్క మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాతా శిశు సంరక్షణ మరియు పోషణ ప్రోగ్రాం అధికారి డాక్టర్. శ్రీకాంత్ రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. ప్రసాద్, డాక్టర్. ప్రేమ్ సింగ్, డాక్టర్ శ్రావణ్, సూపర్వైజర్ దేవేందర్, హెల్త్ అసిస్టెంట్ రాజన్న, ఆరోగ్య కార్యకర్త సత్యనారాయణమ్మ , ఉష, సావిత్రి, వసంత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా సర్వే చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 11 (నిజం చెపుతాం)సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరం నుండి తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమగ్ర కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశారు.ఏ ఒక్క ఇంటిని వదలకుండా, ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేయాలని సూచించారు. ఎన్ని ఇళ్ళు సర్వే పూర్తి చేశారు అనే వివరాలు ప్రతి రోజు సాయంత్రం 5.30 లోపు స్ప్రెడ్ షీట్ లో నమోదు చేయాలని సూచించారు. సర్వే నిర్ణీత గడువులో పూర్తి చేయాల్సి ఉంటుందని అందువల్ల ఎవరైనా ఎన్యుమరేటర్ ఒక రోజు రాని పక్షంలో అతని స్థానంలో రిజర్వులో ఉన్న ఎన్యుమరేటర్ ను పంపించి సర్వే చేయించాలని ఆదేశించారు.కుటుంబ వివరాలు పూర్తి చేసిన ఫారం ఎవరి చేతికి ఇవ్వరాదని, ఫోటో తీసుకోవడం, లేదా కిరాక్స్ తీసుకోవడం వంటివి చేయరాదని వాటిని చాల జాగ్రత్తగా ఎంపీడీఓ కస్టడీలో ఉంచాల్సి ఉంటుందని ఆదేశించారు. ఎవరైనా ఎన్యుమరేటర్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.వనపర్తి జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్దేశించిన సమయానికి విజయవంతంగా ప్రారంభించినందుకుధికారులను కలక్టర్ అభినందించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జడ్పి సి. ఈ. ఓ యాదయ్య, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఎంపీఒ లు వి.సి. లో పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వార భాదితులకు బరోసా

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 11 (నిజం చెపుతాం)ప్రజావాణిలో 10 ఫిర్యాదులు.ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 10 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదులు.06,భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు2,కుటుంబ తగదాల ఫిర్యాదులు 2,పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# కాంగ్రెస్ పార్టీ తోనే సమగ్ర అభివృద్ధి




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ నవంబర్ 11 (నిజం చెపుతాం) మాణిక్ రావు ఠాక్రే విజయాన్ని ఎవరు ఆపలేరు.దీగ్రేస్ ఎన్నికల బహిరంగ సభలో శివసేన పార్టీ పెద్దలు మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే.సభలో పాల్గొన్న దీగ్రస్ ఎన్నికల ఇన్చార్జులు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేంఘారెడ్డి. ఇందిరమ్మ రాజ్యస్థాపనతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని, బడుగు బలహీన వర్గాలతో పాటు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందజేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలను రూపొందించిందని ఈ పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుంది మాజీ ముఖ్యమంత్రి శివసేన పార్టీ పెద్దలు ఉద్ధవ్ ఠాక్రే అన్నారు.మహారాష్ట్ర రాష్ట్రం యావత్మాల్ జిల్లా దీగ్రాస్ నియోజకవర్గం ధార్వాలో సోమవారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్, శివసేన, ఎన్సిపి పార్టీల పొత్తులో భాగంగా దీగ్రాస్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాణిక్ రావు ఠాక్రే గెలుపు ఇప్పటికే ఖాయం అయిందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరం పార్టీలకతీతంగా పనిచేసి మాణిక్ రావు ఠాక్రే గారిని గెలిపించుకోవాలని ఆయన సూచించారు.దీగ్రస్ నియోజకవర్గంలో ఎన్నికల సమన్వయకర్తలుగా పనిచేసే నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి గారు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారి కృషి ప్రశంసనీయమని ఆయన కొనియాడారు.కేవలం రెండు రోజుల వ్యవధిలోనే ఇంతటి భారీ బహిరంగ సభను విజయవంతం చేయడంలో ఎన్నికల ఇన్చార్జీలు ప్రముఖ పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆలయన్స్ పార్టీల పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గాలిపేల్లి కుమార్ కు భారత సేవా రత్న అవార్డు కు ఆహ్వానం



కరీంనగర్ నవంబర్11 (నిజం చెపుతాం) కరీంనగర్ జిల్లా కరీంనగర్ మండల%శీ% బొమ్మకల్ గ్రామానికి చెందిన గాలిపేల్లి అంజమ్మ దుర్గయ్య ల కుమారుడు గాలిపేల్లి కుమార్ విశృతంగా రక్తదాన సేవా కార్యక్రమాలు గాను కర్ణాటక రాష్ట్రము కి చెందిన సోమల రాజు ఫౌండేషన్ వారు గాలిపేల్లి కుమార్ ని ఈ నెల నవంబర్ 14 వ తేదీన మదనపల్లి రోడ్డు లో ఉన్న పీసీర్ హాల్ లో జరిగే నేషనల్ అవార్డ్స్ ఫంక్షన్ కు ఆహ్వానం పలికారు

# కల్వకుర్తి లో ఘనంగా మైనార్టీ వెల్ఫేర్ డే...

**- విద్య అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం చేసిన కృషి ఎనలేనిది కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం.**

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ నవంబర్ 11 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,బ్యాంగి ఆనంద్ కుమార్,ముఖ్య అతిథులుగా హాజరై దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి స్వాతంత్ర్య సమరయోధుడు,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి ఎనలేనిదని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,పట్టణ మాజీ సర్పంచ్ బ్యాంగి ఆనంద్ కుమార్,లు పేర్కొన్నారు. మైనారిటీ వెల్ఫేర్ డే తో పాటు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గురుకుల పాఠశాల విద్యార్థులు చక్కగా అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అంతకంటే ముందు పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీను ముఖ్య అతిథులు వీక్షించారు. అనంతరం చదువులో ఉన్నత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ కిరణ్మయి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్,పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు షానవాజ్ ఖాన్,షేక్ ఏజాస్, గోరటి శ్రీనివాసులు, కో - ఆర్డినేటర్ రూపరాణి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మైనార్టీ నాయకులు మసూద్, రేష్మాబేగం,రెహానాబేగం,తదితరులు పాల్గొన్నారు.






# 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు బదిలీ ఉత్తర్వులు జారీ చేయాలి

**-తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్**




వేములవాడ, నవంబర్ 11(నిజం చెపుతాం)317 బాధిత ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి త్రిసభ్య కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని వారందరికీ న్యాయం చేకూరుస్తామని గౌరవ ముఖ్యమంత్రి ప్రకటించి 15 రోజులు దాటిన వాటిపై ఎలాంటి ఉత్తర్వులు రాకపోవడం ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వ పాలనాశాఖ స్పందించి బాధిత ఉపాధ్యాయులకు బదిలీ ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ పేర్కొన్నారు.వేములవాడ మండలంలో ఉపాధ్యాయుల స్థానిక సమస్యలను తెలుసుకుంటూ వివిధ పాఠశాలలు సందర్శించారు. వివిధ పాఠశాలల్లోని సర్ ప్లస్ ఉపాధ్యాయులను నిబంధనల మేరకు సమీప పాఠశాలల్లో తాత్కాలిక సర్దుబాటు చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వులు జిల్లా విద్యాశాఖ అమలు చేయకపోవడం సరికాదన్నారు. విద్యార్థుల దగ్గరే ఉపాధ్యాయులు ఉండాలన్న నిబంధనకు టిఆర్టిఎఫ్ వ్యతిరేకం కాదని అయితే సర్దుబాటులో నిబంధనలు పాటించకపోవడం ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలిగాయని వీటిని సవరించాలని వారు పేర్కొన్నారు. 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానం మరియు ఈ కుబేర్ లోని పెండింగ్ బిల్లుల సమస్య ప్రధానమైనటువంటి సమస్య అని వీటన్నిటినీ పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కటకం రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు స్వరాజ్ షోరూమ్ నాణ్యమైన సేవలను అందించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



సిరిసిల్ల, నవంబర్ 11(నిజం చెపుతాం)సిరిసిల్లలో నా స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కేకే మహేందర్ రెడ్డి లు ప్రారంభించారు.ప్రజలకు స్వరాజ్ ట్రాక్టర్ షోరూమ్ నిర్వాహకులు నాణ్యమైన సేవలను అందించాలని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ ఆది శ్రీనివాస్ ,మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.సోమవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుండి వేములవాడ వెళ్లే దారిలో నా స్వరాజ్ రైతు ఆటోమోటివ్స్ షోరూమ్ ను వారు స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ట్రాక్టర్ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించినప్పుడే గుర్తింపు ఉంటుందని వారు తెలిపారు. అనంతరం గౌరవ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ గౌరవ కేకే మహేందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, నాగుల సత్యనారాయణ గౌడ్, సంగీతం శ్రీనివాస్ తో పాటుగా మండల నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.షోరూం ప్రారంభోత్సవానికి విచ్చేసిన విశిష్ట ,గౌరవ అతిథులకు షోరూం నిర్వాహకులు ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ వుట్కూరి వెంకట రమణారెడ్డి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు ,మాజీ ప్రజాప్రతినిధులు ,నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ,నా స్వరాజ్ ఆటోమోటివ్స్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజన్న సేవలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు



వేములవాడ,నవంబర్ 11 (నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామిని పవిత్రమైన కార్తీక మాసంలో మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,మాజీ మంత్రి మరియు మాజీ పార్లమెంటు సభ్యుడు మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కనుమూరి బాపిరాజు శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ అర్చకులు వేదోక్తా ఆశీర్వచనం చేసినారు.ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి శేష వస్త్రం సమర్పించి లడ్డు ప్రసాదం అందజేశారు. మంత్రి ప్రొన్నం ప్రభాకర్ ను అలాగే కనుమూరిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ గజ్వేల్ రమేష్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు జి అశోక్ ఆలయ పర్యవేక్షకులు వారి నరసయ్య పిఆర్ఓ ఎడ్ల శివ సాయి లు ఉన్నారు.

# వేములవాడ పట్టణంలోని నంది కమాన్ వద్ద రంగవల్లి విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించిన ప్రముఖులు

వేములవాడ,నవంబర్ 11 (నిజం చెపుతాం) రంగవల్లి జ్ఞాపకార్థం వేములవాడ పట్టణంలో ని నంది కమాన్ వద్ద నిర్మించిన రంగవల్లి విజ్ఞాన కేంద్రం ను, సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, పలువురు రచయితలు,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క ,ఇతర ప్రముఖులతో కలసి రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రంగవల్లి నిజం కాలం నుండి పోరాటం చేసిన గొప్ప మహిళ.రంగవల్లి పెరు మీద ఒక విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనియం.రంగవల్లి విజ్ఞాన కేంద్రంను ఉపయోగించుకోవాలి .దొరల పాలనకి వ్యతిరేఖంగా పోరాటం చేశారు.పేద ప్రజల కోసం భూస్వాములకు,,దొరలకు వ్యతిరేకంగా అనేక పోరాటలు చేసారు.సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేఖంగా పోరాటం చేస్తూ, అదివాసి బిడ్డలకు అండగా నిలబడ్డారు రంగవల్లి విద్యార్థి దశలోనే విద్యార్థి ఉద్యమాలలో పని చేశారు.ప్రగతి శీల సంఘంలో, విప్లవ పార్టీలో కొనసాగుతూ పేద ప్రజల కోసం అనేక పోరాటం చేసి గొప్ప వ్యక్తి ,పార్టీలు వేరైనా భావాలు వేరైనా అందరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేశాం.రంగవల్లి విజ్ఞాన కేంద్రంను ఉపయోగించుకోవాలి.దొరల పాలనకి వ్యతిరేఖంగా పోరాటం చేశారు.పేద ప్రజల కోసం భూస్వాములకు,,దొరలకు వ్యతిరేకంగా అనేక పోరాటలు చేసారు.సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేఖంగా పోరాటం చేస్తూ, అదివాసి బిడ్డలకు అండగా నిలబడ్డారు.రంగవల్లి విద్యార్థి దశలోనే విద్యార్థి ఉద్యమాలలో పని చేశారు.ప్రగతి శీల సంఘంలో, విప్లవ పార్టీలో కొనసాగుతూ పేద ప్రజల కోసం అనేక పోరాటం చేసి గొప్ప వ్యక్తి.పార్టీలు వేరైనా భావాలు వేరైనా అందరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేశామని తెలిపారు.

# సిపిఎం పార్టీ, సిఐ.టియు నుండి మోర అజయ్ తొలగింపు

తంగళ్లపల్లి, నవంబర్ 11, (నిజం చెపుతాం) సిపిఎం తంగళ్ళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ పత్రిక ప్రకటన తెలియపరుస్తూ సిపిఎం పార్టీ సభ్యుడు మోర అజయ్ గత కొంత కాలంగా పార్టీ నిబంధనలకు విరుద్ధంగా, పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం జరుగుతుందని, అతనితో పద్ధతి మార్చు కోవాలని అనేక సార్లు పార్టీ జిల్లా కమిటీగా కూడా తెలియ జేసినప్పటికీ కూడా తన పద్ధతి మార్చుకో కుండా అదే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం జరుగుతుందని, కావున పార్టీ నిర్ణయం మేరకు మోర అజయ్ నీ సిపిఎం పార్టీ నుండి తొలగించడం జరిగిందని అన్నారు. నేటి నుంచి సిపిఎం పార్టీకి గాని, సిఐటియు బీడీ సంఘానికి గాని మోర అజయ్ కి ఏలాంటి సంబంధం లేదని తెలిపారు.

# కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాపును నెలకొల్పడాన్ని నిరసిస్తూ మూడు రోజులపాటు కటింగ్ షాపులు బంద్



వేములవాడ,నవంబర్ 11 (నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలో మూడు రోజులపాటు కటింగ్ షాపులను మూసివేస్తున్నట్లు నాయి బ్రాహ్మణ కులస్తులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మంగలి కులానికి చెందిన వ్యక్తి కాకుండా, వేరే కులానికి చెందిన వ్యక్తి కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాపును నెలకొల్పడాన్ని నిరసిస్తూ మూడు రోజులపాటు వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నట్లు, కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాప్ నెలకొల్పడంతో మా వ్యాపారాలు దెబ్బ తినే ప్రమాదం ఉందని, ఈ నిరసన కార్యక్రమాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటున్నట్లు కులస్తులు తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి నాయి బ్రాహ్మణ కులస్తులకు న్యాయం చేయాలని, లేనియెడల న్యాయం జరిగే నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గడ్డం నవీన్,ఉపాధ్యక్షులు సారంపల్లి సంతోష్, ఇన్నారం రమేష్,ప్రధాన కార్యదర్శి గంగిపల్లి చిరంజీవి, ఉప కార్యదర్శి అమృతా అనిల్, కో కార్యదర్శి వెలిచాల శ్రీకాంత్, భూమేష్, గడ్డం తిరుపతి, కళ్యాణం లక్ష్మణ్, కోత్వాల్ నరసింహులు, సూత్రం శ్రీనివాస్,గంగిపల్లి రవి, ఇన్నారం మహేష్, గడ్డం రాజు, వెలిచాల శ్రీధర్, కంది సుదర్శన్, తంగడిపల్లి భూమేష్, తంగదపెల్లి శ్రీనివాస్, ఇన్నారం ప్రశాంత్ తదితరులున్నారు.

# వేములవాడ పట్టణంలో 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**- ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి**



వేములవాడ,నవంబర్ 11 (నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలోని మహంకాళి చౌరస్తా వద్ద 21 వార్డు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో స్థానిక నాయకులతో కలసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ అధ్యక్షుడు బుస్స దశరథం, వార్డు ఇంచార్జ్ కోయల్ కార్ మస్తాన్, కూర దేవయ్య, నాగభూషణం, వస్తాదు కృష్ణ,దైత కుమార్, శ్రీధర్, శశి తదితరులు పాల్గొన్నారు.

# ఎం పి ఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- ప్రారంభించిన బిజెపి రాష్ట్ర నాయకులు రేగుల రాజ్ కుమార్**

వేములవాడ నవంబర్ 11 నిజం చెపుతాం) వేములవాడ పట్టణంలో ఎం పి ఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన (రేగుల రాజ్ కుమార్) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు.శ్రీ మహాలక్ష్మి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. మనకు మానసిక ఒత్తిడే కాకుండా క్రీడల ద్వారా మనిషికి ఎంతో ఉత్తేజాన్ని ఇస్తుంది ఇట్టి కార్యక్రమంలో ఆర్గనైజర్ బైరి సతీష్, రన్నరు స్పాన్సర్ స్ రేగుల రాజ్ కుమార్ కప్స్ స్పాన్సర్ లికోలాకాని రాజులిటీం కెప్టెన్స్ మామిండ్ల రాజ్ కుమార్, కొండరాజు ,కోలకాని దినేష్ చొప్పరి దీపక్ ఉప్పుల వెంకటేష్, పిల్లి కిరణ్, పిల్లి శ్రీకాంత,మ్యాన సంతోష్ కుమార్, రామకృష్ణ, %ణతీ% మధు, కోరిపు మహేష్, సాయి, ఉడతల రాజు, కొండసాయి, భవాని శంకర్, శేఖర్, కూన రాజు, వావిలాల లక్ష్మణ్, గొట్టం నవీన్. యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సుద్దపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించినం అనడం అవాస్తవం



మాడ్గుల నవంబర్ 11 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య (చంటి బాబు), అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తన సొంత స్థలం ఉచితంగా ఇచ్చినట్టు సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసుకోవడం వారికి తగదని సుద్దపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు విమర్శించారు.గ్రామంలోని భక్తారావుకు సంబంధించిన భూమిని వారు అన్యాయంగా ఆక్రమించుకొని అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తన సొంత స్థలం ఇస్తున్నామని చెప్పుకోవడం వారికి తగదని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తాజా మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య తప్పుడు ఆరోపణలు మానుకొని భక్తారావుకు సంబంధించిన భూమిని గ్రామ అవసరాల కొరకు మహనీయుల విగ్రహాల కొరకు,బస్టాండ్ నిర్మాణానికి గతంలోనే గ్రామస్తుల సమక్షంలో భక్తారావు చెప్పారని వారు సందర్భంగా గుర్తు చేశారు.ఈ విషయంపై తాజా మాజీ ఎంపీటీసీ గార వెంకటయ్యకు చిత్తశుద్ధి ఉంటే భక్తారావుకు సంబంధించిన ఏదైతే స్థలాన్ని కబ్జా చేశారో ఆ స్థలాన్ని మొత్తం గ్రామ అవసరాలకు వినియోగించుకునే విధంగా అప్పగిస్తే అంబేద్కర్ యువజన సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు అందరు కూడ స్వాగతిస్తారని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్యార అనిల్,ఎన్ కిరణ్, గ్యార యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ ఏర్పుల సాయిలు, గ్యార చంద్రయ్య, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గ్యార అంజయ్య, గ్యార శంకరయ్య, గ్యార శ్రీకాంత్,గజ్జ బాలరాజ్ గౌడ్, పందుల వెంకటయ్య గౌడ్, యాతం లింగయ్య యాదవ్, సన్నాయిల మల్లయ్య యాదవ్ తదితరులు ఆరోపించిన వారిలో ఉన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ విద్యా దినోత్సవము




శేరిలింగంపల్లి, నవంబర్ 11( నిజం చెపుతాం ) : – ఈరోజు జాతీయ విద్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోగల జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర భారతావని తొలి విద్యశాఖామాత్యులు, భారతరత్న అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ డిపార్టుమెంటుకు చెందిన ఆచార్య రావుల కృష్ణ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ " దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శి మరియు విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాద్ " అని కొనియాడారు. " ఆజాద్ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు. స్వాతంత్రోద్యమంలో పది సంవత్సరముల కారాగార శిక్షను అనుభవించిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఆజాద్ పండితుడు, కవి, సంపాదకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు" అని అన్నారు. " ఆయన బహుభాషా కోవిదుడు (అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ). ఆయన స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వములో 11 సంవత్సరముల పాటు విద్యశాఖామాత్యులుగా కొనసాగి విద్యా సంస్కరణలకు విశేష కృషి చేశారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే విద్యలో ప్రగతి సాధించాలని భావించి 1948లో ప్రాథమిక, ఉన్నత విద్యకు అలాగే 1952లో సెకండరీ విద్యకోసం ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేశారు. విద్యశాఖమాత్యులుగా పనిచేసిన తొలి అయిదేళ్ళ కాలంలోనే యూజీసీ , ఐసీసీఆర్ , ఏఐసీటు , సి ఐ ఎన్ ఆర్, వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో పాటు ఖరగ్ పూర్ లో తొలి ఐఐటీ ఏర్పాటు చేశారు. వీటితో పాటు సంగీత, సాహిత్య, లలితకళల సర్వతోముఖాభివృద్ధికి అకాడమీలను నెలకొల్పారు. స్వయంప్రతిపత్తి సంస్థలైన భారతీయ సంస్కృతిక సంబంధాల మండలి, సంగీత నాటక అకాడమీ, సాహిత్య అకాడమీ, ఆరట్స్ అకాడమీలను స్థాపించారు. చిన్నపిల్లలకు 6 సంవత్సరముల నుండి 14 సంవత్సరముల వరకు ఉచిత నిర్బంధవిద్య ఉండాలని, అలానే ముఖ్యంగా బాలికలు విధిగా పాఠశాలలకు వెళ్ళాలని ప్రణాళికలను సిద్ధం చేశారు. ఆయన హిందూ ముస్లింల ఐక్యతకు కూడా కృషి చేశారు. ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1992లో మన దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న తో గౌరవించి ఆయన జన్మదినమైన నవంబరు 11ను 2008వ సంవత్సరము నుండి జాతీయ విద్యా దినోత్సవముగా ప్రకటించి అమలుచేయడం జరుగుతుంది"లి అని అన్నారు. "నేటి విద్యా విధానంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. "అంతర్జాతీయంగా అంతర్జాలం అభివృద్ధి చెందిన ప్రస్తుత తరుణంలో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారింది. విద్యా విధానంలో వస్తున్న నూతన సాంకేతికతను ఆకళింపు చేసుకొని ప్రపంచస్థాయి విద్యార్థులతో ధీటుగా మన విద్యార్థులు కూడా రాణించాలంటే కృషి, పట్టుదల, ఏకాగ్రతలతో పాటు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందిపుచ్చుకోవాలి. ఒక వ్యక్తి, ఒక పుస్తకం లేదా ఒక కలము వీటికి దేశ భవిష్యత్తును మార్చ గలిగే శక్తి ఉంది. సంస్కారముతోనే విద్య అబ్బుతుంది. విద్యతో పాటు నూతన వృత్తి నైపుణ్యాలను కూడా




నేర్చుకోవాలి. భాషాపరమైన నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలి. చేతి వ్రాతను బాగా అభ్యాసం చేయాలి. అలాగే పుస్తక పఠనం చేశారు. నేటి విద్యార్థులే నేటి పౌరులు. నేటి విద్యార్థులు అంతర్జాలానికి ఆకర్షితులై వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. అవసరమైనంత వరకే అంతర్జాలాన్ని ఉపయోగించుకోవాలి" అని కోరారు. " చెడు అలవాట్లకు (ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగం) దూరంగా ఉండాలి. పౌష్టికాహారం తీసుకుంటూ నిత్య వ్యాయామం, ధ్యానం ఆచరించి ఆరోగ్యాన్ని కాపాడుకొని అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న అవకాశాలను అంది పుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశాభివృద్ధికి పాటు పడటంతో పాటు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయడమే మనము ఆయనకు అర్పించే నిజమైన నివాళి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయరాలు శ్రీమతి %గా%.అనురాధ, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, జిల్ మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

మాడ్గుల నవంబర్ 11 (నిజం చెపుతాం): విదేశీ( లండన్) పర్యటన గత ఐదు రోజులుగా తిరిగి స్వదేశానికి వచ్చిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్,తాజా మాజీ ఎంపిటిసి బట్టు కిషన్ రెడ్డి,మాడ్గుల మాజీ సర్పంచ్ సునీత కొండారెడ్డి,నాయకులు ఇర్విన్ గ్రామానికి చెందిన సూదిని శ్రీనివాస్ రెడ్డి కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామానికి చెందిన పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్,అమన్ గల్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,కడ్తాల్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల శేఖర్ గౌడ్,వెంకటయ్య గౌడ్ తదితరులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మాడ్గుల నవంబర్ 11 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి 1992–93 బ్యాచ్ కి చెందిన విద్యార్థిని విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు గత జ్ఞాపకాలను నెమరు వేసుకొని రోజంతా ఆనందోత్సవాల మధ్య గడిపారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో నర్సాయపల్లి గ్రామానికి చెందిన కొత్త పాండు గౌడ్, పంజుగుల వెంకటేష్ గౌడ్, గుమ్మడి వెల్లి లక్ష్మయ్య, కడారి వాసుదేవ్,మధుకర్ గౌడ్,ఆర్ వెంకట్ రెడ్డి, నర్సింగ్ కృష్ణ గౌడ్, జి మదర్, బి సాయి రెడ్డి,వనజాత, స్వప్న,మల్లమ్మ, శిరీష,రాజేశ్వరి,అనిత, భారతమ్మ,కామేశ్వరి,చంద్రకళ. వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు పరమేశ్వర, రామనాథం, జగత్ రెడ్డి,సత్తయ్య,జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సదర్ ఉత్సవాలు...



## - హిందూ ఐక్యతను చాటిన సదర్ ఉత్సవాలు
## - షాద్ నగర్ సదర్ ఉత్సవాలలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ,నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

షాద్ నగర్ నిజం చెపుతాం నవంబర్ 11 షాద్ నగర్ పట్టణంలో పార్టీలకు,కులాలకు అతీతంగా సదర్ ఉత్సవ సమితి అధ్యక్షులు యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాలలో భాగంగా ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డీకే అరులి స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, లిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారు పాల్గొన్నారు.వారితో పాటు ఎలాగమోని యాదయ్య అందే బాబాయ్య , శ్యామ్ సుందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, బాలరాజు ప్యాట అశోక్ ,వంశీ కృష్ణ, నడికూడ రఘునాథ్ యాదవ్,దంగు శ్రీనివాస్ యాదవ్ మరియు ప్రజా ప్రతినిధులు షాద్ నగర్ పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా లినెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ భారతదేశానికి భగవద్గీత ను అందించిన శ్రీకృష్ణుని వారసులైన యాదవులు ప్రతీ సంవత్సరం పార్టీలకు కులాలకు అతీతంగా షాద్ నగర్ పట్టణంలో సదర్ ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తూ, హిందూ ఐక్యతను చాటుతున్నారని అభినందించారు.

# ఆలయాన్ని తొలగించే ప్రసక్తే లేదు...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, నవంబర్ 11 ( నిజం చెపుతాం ) :- ఈరోజు కొండాపూర్ డివిజన్,రాజీవ్ కాలనీ (వడ్డెర బస్తీ) లో గత 40 ఏళ్లకు పైగా ఆలయం ఉండగా అందులో గత కొన్ని నెలల క్రితం వారు శివాలయం కట్టాలని నిర్ణయించుకుని నిర్మాణం చెప్పట్టడం జరిగింది. ఇప్పుడు ప్రక్కన ఒక ప్రైవేటు ఆసుపత్రి నిర్మాణం జరుగుతుండగా వారికి రోడ్ ఉన్నదని ఆలయాన్ని తొలగించాలని కాలనీ వాసులను వొత్తిళ్ళకు గురిచేస్తూ పోలీసులతో ఇబ్బంది పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారని కాలనీ వాసులు తెలియాజేయగా కాలనీ లోని ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆలయం ఎన్నో ఏళ్ల నుండి ఉన్నదని ఈరోజు కొత్తగా రోడ్ ఎలా వచ్చిందని ప్రశ్నించారు, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలయాన్ని తొలగించే ప్రసక్తే లేదని ఆలయం జోలికి వస్తే రాష్ట్ర స్థాయిలో అన్ని వర్గాల వారిని కలుపుకుని అడ్డుకుంటామని హెచ్చరించారు, కాలనీ వాసులకు ఏ సమయమైనా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు, అవసరమైతే కేంద్ర మంత్రి మర్యులు కిషన్ రెడ్డి గారు,బండి సంజయ్ గార్ల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునేలా చూస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రాజేందర్ రెడ్డి, వెంకటేష్, మల్లేష్, మన్యం కొండా సాగర్, స్థానిక కాలనీల వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

## - రైతులకు భోజనాలు వడ్డించిన ఎమ్మెల్యే శంకర్





షాద్ నగర్ నిజం చెపుతాం నవంబర్ 11 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల కేంద్రంలో ఎలికట్ట గ్రామంలో ఫరూఖ్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని షాద్ నగర్ శాసనసభ్యులు, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. రైతులు దళారులను విశ్వసించకూడదని నేరుగా ప్రభుత్వానికి ధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతుకు ప్రభుత్వం ద్వారా మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ సుధాకర్, అగ్రికల్చర్ ఎడి రాజారత్నం, కొందుర్గు వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ బక్కన్న యాదవ్, వైస్ ఛైర్మన్ పాండు రంగా రెడ్డి,బాబు నాయక్ కాంగ్రెస్ నాయకులు బాబర్ అలీ ఖాన్, శ్రీకాంత్ రెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ%, సాధిక్ భాయ్, ఇబ్రహీం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జనప్రియ వెస్ట్ సిటీ కాలనీవాసులు..



శేరిలింగంపల్లి, నవంబర్ 11 ( నిజం చెపుతాం ) :- మియాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ వెస్ట్ సిటీ కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది దీనిపై కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ సానుకూలంగా స్పందించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని జనప్రియ వెస్ట్ సిటీ కాలనీ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, %గూజ% ఛైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని, కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులను, సీసీరోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని, మంజీర మంచినీటి వసతిని మెరుగుపరుస్తామని తెలిపారు.జనప్రియ వెస్ట్ సిటీ కాలనీలో దశలవారిగా అన్ని పనులు పూర్తిచేసి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని కార్పొరేటర్ తెలిపారు ముఖ్యంగా మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండడం జరుగుతుందని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మర్రపు గంగాధర్ రావు,జనప్రియ వెస్ట్ సిటీ కాలనీవాసులు ఇన్నారెడ్డి, సోమిరెడ్డి, ఇమ్మణీయులు, రామలింగం, ప్రదీప్, శ్రీనివాస్ రెడ్డి, శర్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువుల పునరుత్పత్తిలో సమస్యల నివారణకే పశువైద్య శిబిరాలు

## - మండల పశు వైద్యులు డా నందయ్యా గారి నేతాజీ



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి ఏ తుక్కా రెడ్డి నవంబర్ 11(నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ పాడి పశు వులు. పేయ్యలు సకాలంలో చుడి కట్టకపోవడం కట్టిన నిలవక పోవడం వంటి సమస్యలతో రైతులు నష్టపోతున్నారని విటి నివారణ కొరకే ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించడం జరుగుతున్నదని నారాయణ ఖేడ్ మండల పశువైధ్యులు డా నేతాజీ అన్నారు. సోమవారం నాడు జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆనంత్ సాగర్ గ్రామంలో నిర్వహించిన వైద్య శిభిరం లో అయన పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు చేశారు. మరియు పాడి పశువుల పోషణ గర్భస్త వ్యాదులు వాటి నివారణ పై రైతులకు అవగహన కల్పించారు.గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలనుండి ఇక్కడ గోపాల మిత్ర కే నారాయణ రైతు ఇంటిముందు పశు వులకు కృత్రిమ గర్భాదారణ చేయడం ధ్వారా మేలు జాతి దూడలు అధికంగా ఉన్నాయని ఇలాగే రైతులు గోపాల మిత్ర సేవలు వినయోగించుకొని మేలు జాతి పశు సంపదను పెంచాలని అన్నారు. మరియు దూడలకు సమయానికి నట్టల నివారణ మందులు వేస్తూ వాటి పోషణ పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామం లో 15 పశువులకు గర్భస్త పరీక్షలు.4 పశువులకు గర్భధారణ టీకాలు.32 దూడలకు నట్టల నివారణ మందులు. వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా నేతాజీ సూపర్ వైజర్ తుక్కారెడ్డి గోపాల మిత్రలు కే నారాయణ. సి హెచ్ మల్లేశం. ఏ సాయిలు. పి సంతోష్ కుమార్. ఓ ఏస్ మాజీద్. పాడి రైతులు పాల్గొన్నారు.

# చొల్లేడు లో తండ్రిని చంపిన పెద్ద కొడుకు



మునుగోడు నవంబర్ 11 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లేడు గ్రామ పంచాయతీ పరిధిలోని కట్కూరి రామచంద్రం అతనికి నలుగురు కుమారులు ఒక్క కుమార్తె గత కొంతకాల క్రితం ఉంటున్న అతను మతిస్థిమితం కోల్పోయి ఉండి తరచు కుమారులతో గొడవ పడుతుండగా శనిక ఆవేశంలో అతని పెద్ద కుమారుడు కట్కూరి నరసింహ అతని తండ్రి తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది ఈ మృతికి ఎలాంటి వివరాలు తెలియలేదు...